# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 6, నవంబర్ 2023 16 పేజీలు




మాట్లాడుతున్న ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

## సంఘాలు సంఘటితంగా......
# పనిచేయాలి

వివరాలు 2 లో..

• సంపూర్ణ మద్దతు ప్రకటించడం సంతోషకరం • ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*

సంఘాలు సంఘటితంగా ఎన్నో ప్రయోజనాలు ఉంటాయని బిఆర్ఎస్ గెలుపు కోరుతూ తమ మద్దతు ప్రకటించడం ఎంతో సంతోషకరమని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వరంగల్ పశిచమ నియోజకవర్గం కెమిస్ట్రీ, డ్రగ్గిస్ట అసోసియేషన్, యూనికాన్ ఆర్గానిక్ లిమెటెడ్ వారి ఆధ్వర్యంలో సమావేశం ఇర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్‌విప్ మాట్లాడుతూ ఇలా ఎన్నికల సమయంలో ఆత్మీయులను చూస్తే ధైర్యం వస్తుందని, మీలో ఒక కుటుంబ సభ్యుడిగా అన్నగా, తమ్ముడిగా, అండగా ఉంటానని అన్నారు. ఐదేళ్ల కనపడని వ్యక్తులు ఐదు నెలల ముందు మాత్రం ఎన్నికల్లో ఓట్లు సాధించాలనేటువంటి ఉద్దేశంతో మీ దగ్గరికి వస్తున్నారని అన్నారు. మీరు అప్రమత్తంగా ఉండాలన్నారు. ప్రజల సమస్యలపైన వారికి అవగాహన లుదు అని, వారున్న పార్టీలోనే వారికి వర్గ పోరు ఉందని అన్నారు. ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నప్పుడు రానటువంటి వ్యక్తులు, ఎన్నికల్లో నాపై యుద్ధం చేసేందుకు వస్తున్నారని కానీ మీరే ఆ బలగం మీరు నా వెంట ఉన్నంత వరకు మీ యొక్క ఆశీర్వాదం ఉన్నంత

## అట్టుడికిపోతున్న సరిహద్దులు.. తెలంగాణలోకి....
# మావోలు



### ప్రత్యేకంగా సమావేశమైన పోలీస్ ఉన్నతాధికారులు

*ప్రభాతవార్త ప్రతినిధి జయశంకర్ భూపాలపల్లి:*

తెలంగాణ, చత్తీస్‌ఘడ్ రాష్ట్రాలలో కొద్ది రోజుల్లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చత్తీస్‌ఘడ్, తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో కొద్ది రోజులుగా యుద్ధ వాతవారణం నెలకొంది. నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలైన చత్తీస్‌ఘడ్, తెలంగాణ రాష్ట్రాలలో ఏకకాలంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతుండడంతో ఇరు రాష్ట్రాల పోలీస్ స్పెషల్ పార్టీ బలగాలు రెండు రాష్ట్రాల సరిహద్దులలో హై అలర్ట్ ప్రకటించారు. పోలీస్ బలగాలు ఒకవైపు మావోయిస్టుల కట్టడి కోసం సరిహద్దు అటవి ప్రాంతాలలో ముమ్మరంగా కుంబింగ్ చర్యలు జరుగుతున్న దండకారణ్య అటవి ప్రాంతంలో మావోయిస్టులు అడప దడప దుశ్చర్యలకు పాల్పడుతున్నారు. తెలంగాణ సరిహద్దు ప్రాంతాలలో పోలీసు బలగాలు ఎప్పటికప్పుడు అప్రమత్తత చర్యలపై అప్డేడ్ అవుతున్న నేపథ్యంలో నక్సల్స్ ఒకటి రెండు బలగాలు తెలంగాణలో ప్రవేశించినట్లు తెలుస్తుంది... ? ఇటీవల చత్తీస్‌ఘడ్ అటవి ప్రాంతంలో మావోయిస్టులు వ్యూహాత్మకంగా పోలీస్ బలగాలకు చిక్కకుండా బిజెపి నాయకులే లక్ష్యంగా దాడులు చేస్తూ ఇప్పటి వరకు ఇద్దరు బిజెపి నేతలను కాల్చి చంపినట్లు పోలీస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎన్నికల సమీపిస్తున్న ఈ తరుణంలో మావోయిస్టులు బిజెపి పార్టీ టార్గెట్ నేతలపై దాడులు చేయడానికి వ్యూహరచన చేసినట్లు పోలీస్ ఉన్నతాధికారులకు పక్క సమాచారం ఉంది. దీనితో వారి పట్ల ఉన్నత స్పెషల్ పార్టీ బలగాలు డేఘా కళ్లతో నిఘా వేస్తూ ముందుకు సాగుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో దండకారణ్య అటవి ప్రాంతాన్ని ఆనుకుని ఉన్న ప్రాణహిత నది పరివాహక ప్రాంతాలలో స్పెషల్ పోలీస్



2 లో..

## కేసిఆర్
## తప్పుడు ప్రచారాలను
# తిప్పికొట్టాలి

వివరాలు 16 లో..




మాట్లాడుతున్న ప్రొఫేసర్ కోదండరామ్

తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫేసర్ కోదండరామ్

*ప్రభాతవార్తప్రతిధి- హన్మకొండ:*

ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా చేస్తున్న కేసిఆర్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలని దృష్టపాలన అంతంలో ఉద్యమకారులు కీలకపాత్ర పోషించాలని తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫేసర్ కోదండరామ్ అన్నారు. త్యాగాలతో ఏర్పాటు చేసుకున్న తెలంగాణలో గత 10 ఏండ్లుగా దోపిడి చేస్తున్న కేసిఆర్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తప్పికొట్టడం వల్లనే బిఆర్ఎస్ పార్టీని ఓడించగలమని అన్నారు. టిజెఎస్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు చిల్లా రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సద్సులో ఆయన పాల్గొని తెలంగాణ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని ఓడించడంలో ఉద్యమకారులు పాత్రపై



ఇదే అదునుగా భావిస్తున్న జనాలు

2 లో..

## రాజకీయ సభలకు
# కిరాయి జనాలు

**అధిక భారంతో తలలు పట్టుకుంటున్న అభ్యర్థులు**

*మరిపెడ, నవంబర్05, ప్రభాతవార్త*

తెలంగాణ శాసనభ సాధారణ ఎన్నికల్లో నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీలు ప్రచార పర్వాలు, సభలు, సమావేశాలకు కిరాయి జనాలకు భలే డిమాండ్ పెరిగిందని అనడంలో అతిశయోక్తి లేదు. సామూహిక పండుగలు, ఉత్సవాలకు భారీగా ప్రజలు హాజరైనట్లు పార్టీల సభలకు హాజరవుతున్నాంటే

# రాజకీయ సభలకు కిరాయి జనాలు

**మొదటి పేజి తరువాయి :**

ప్రజలకు డబ్బే ప్రాధాన్యంగా కనిపిస్తోంది. గతంలో రాజకీయ సభలకు ప్రజలు ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొనేవారు. ఇప్పుడు ఆ పరిస్థితులు అస్సలు కనిపించడం లేదు. ఎన్నికల సీజన్ కావడంతో అంతా డబ్బుకే మొగ్గుచూపుతున్నారు. రోజుకూలికి పోయేవారికి రోజువారిగా రూ.400 నుండి 500ఇస్తే తప్పా ప్రచారానికి వెళ్లే పరిస్థితి కనిపించడంలేదు. ప్రస్తుతం రైతులకు మంచి పనిదినాలు కావడంతో ప్రజల కొరత ఎక్కువగా ఉంది. ఎన్కిలలో వివిధ పార్టీల తరుపున ప్రచారానికి కార్యకర్తల కొరత విపరీతంగా నెలకొంది అనడంలో సందేహంలేదు. దీంతో ఎక్కువమొత్తంలో ఎవరు డబ్బులిస్తారో వారికే ప్రచారానికి వెళ్తున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో పోటీచేసే అభ్యర్థులు కిరాయి జనాలను చేర్చుకోక తప్పడంలేదు. ప్రచారంలో ఒక వ్యక్తి రూ.500తో పాటుగా ఒక కోటర్‌సీసా ఇస్తే తప్పా ప్రజలు వచ్చే పరిస్థితి లేదు.



రాజకీయ నాయకుల సభల ఏర్పాట్లకు జన సమీకరణ అభ్యర్థులకు పెద్ద తలనొప్పిగా మారింది. దీంతో రాజకీయ పక్షాలు తప్పని పరిస్థితుల్లో మరింత ఎక్కువ కూలి చెల్లించి జన సమీకరణలు చేస్తున్నారని ఆరోపణలు ప్రజల నుండి బహిర్గతంగానే వినిపి స్తున్నాయి. ఈ ఎన్నికల సీజన్‌లో అద్దె జనాలకు భారీగా డిమాండ్ పెరిగినట్లు రాజకీయ పక్షాలు సైతం చర్చించు కుంటు న్నాయి. ఎన్నికల వేళ మాత్రమే సాధారణ జనాలు రాజకీయ జనాలకు గుర్తొస్తున్నారు. ఎన్నికలు అయ్యాక ముఖం చాటేస్తారని ఉచితంగా సభలకు ఎందుకు వెళ్లాలని డబ్బులు తీసుకొని వెళ్లడమే మంచిదని ప్రజలు వాడ వాడలా చర్చించు కుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ ఓటర్లు తొందర పడకుండా సుదీర్ఘంగా ఆలోచన చేసి స్థానికంగా ఉండి సామా న్యులకు సేవ చేసే వారిని, విజ్ఞానవంతున్ని గుర్తించి ఓటర్లు ఓట్లు వేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# సంఘాలు సంఘటితంగా పనిచేయాలి

**మొదటి పేజి తరువాయి :**

ఉన్నంత వరకు సేవ చేస్తానన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ అనేక మందికి అనేక పదవులు ఇచ్చారని నాకు కూడా చీఫ్‌విప్ పదవి ఇస్తే ఆ హోదాను నేను వాడు కోకుండా మీ మధ్యలోనే నీ మనిషిగా పనిచేశానని అన్నారు. 30 సంవత్స రాల రాజకీయ జీవితంలో ప్రజలంతా అం డగా ఉన్నారని, ఇన్ని సంఘాల వారు సంఘటితంగా సంపూర్ణ మద్దతు తెలపడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్మమంలో కూడా చైర్మన్ సుందర్‌రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కోఆర్డినేటర్ పులి రజినీకాంత్, హనుమకొండ డ్రగ్గిస్ట్, కెమిస్ట్రీస్,



అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మధూకర్ రావు, కోశాధికారి శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు శివాజీ, యూనికాన్, ఆర్గనిక్ లిమెటెడ్ అధ్యక్షులు సుధాకర్, ప్రధాన కార్యదరిశ రామచందర్, నాయకులు బాలరాజు, నబి, నాగేశ్వరరావు, ప్రభాకర్‌రావు, రమేష్, దేవ సుబ్రహ్మాణ్యంతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు బిఆర్ఎస్‌కు ఊహించని ఎదురు దెబ్బ

## ఉద్యమకారుడు బిఆర్ఎస్ సీనియర్ నేత కాంగ్రెస్‌లో చేరిక

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో కొనసాగుతున్న చేరికల పర్వం

*వరంగల్ ప్రతినిధి, నవంబర్ 05, ప్రభాతవార్త*

వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యేగా కొండా సురేఖను గెలిపించడమే లక్ష్యంగా కదులుతున్న ముఖ్య నాయకులు , కార్యకర్తలు యువత వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని వరంగల్ తూర్పు కోటకు చెందిన మాజీ ఎఎంసి డైరెక్టర్ చందర్, 19వ డివిజన్ బిఆర్ఎస్ సీనియర్ నేత, ఉద్యమకారుడు, మోతిలాల్ ఆధ్వర్యంలో 2వేల మంది బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరారు. 22వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ సయ్యద్ వసీం ఆధ్వర్యంలో డివిజన్‌కు చెందిన పలువురు ముస్లిం మైనార్టీ నాయకులు, మహిళలు, యవకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొండా సురేష్, మురళీదర్‌రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి



సాదరంగా ఆహ్వా నించారు. ఈ సంద ర్భంగా కొండా సురేఖ మాట్లా డుతూ వరంగల్ తూర్పులో ఎటువంటి అభివృద్ధి జరిగిందో ప్రజలందరూ చూస్తున్నారని, తాము చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసునని అన్నారు. నియోజకవర్గంలో నిరు ద్యోగం పెరిగి జీవనోపాధి లేక యువత ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారం కోసం హంగు, అర్భాటాలే తప్ప సామాన్య పేదలకు చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, కొండా యువసేన, కార్యకర్తలు, భారీగా తరలి వచ్చారు.

## తూర్పులో బిఅర్ఎస్‌కు

# మద్దతుగా తరలివచ్చిన జనం

## ..ఖిలా వరంగల్‌లో నరేందర్‌కు ఘనస్వాగతం

*ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్*



వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 38వ డివిజన్లో కార్పొరేటర్ బైరబోయిన ఉమాదామోదర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి వచ్చిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ కు ఖిలా వరంగల్ ప్రజలు ఘనస్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కింగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎసన పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అబివృద్ధి నోయుకోకోకుండా చేశారు. అజంజాహి మిల్ కాంగ్రెస్ అమ్ముకుని ఉపాది లేకుండా చేస్తే కేసీఆర్ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి 10వేల ఉద్యోగాల కు రూపకల్పన చేశారు. కేసీఆర్ అన్ని వర్గాలకు అండగా మేనిఫెస్టో రూపొందించి లో ఉన్న పథకాలను రెట్టింపు చేసి కొత్త పథకాలను రెట్టింపు చేసి కొత్త పథకాల ను గేలిచినంక అందిస్తారు. 11సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు ఎందుకు పూర్తి చేయలేదు తెలంగాణ పాదించుకున్నాక కేసీఆర్ నాయకత్వాన ఎంత అభివృద్ధి చెందింది గమనించాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తా అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ అందించలని కోరారు.

## ప్రధాని నరేంద్రమోడి

# చిత్రపటానికి పాలాభిషేకం

*నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త*



గత మూడు సంవత్సరాల నుండి పేద బలహీన వర్గాలకు అండగా ప్రధానమంత్రి అన్నయోజన స్కీమ్‌లో ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తున్నారు. అదేవిధంగా మరో ఐదు సంవత్సరాలు ఉచితంగా రేషన్ బియ్యం ఇస్తామని ప్రకటించడంతో ప్రధాని నరేంద్రమోడి చిత్రపటానికి ఆదివారం పాలాభిషేకం చేశారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు బాల్నె జగన్ ఆధ్వర్యంలో 13వ వార్డులో ఉన్న రామాలయం గుడిలో పూజా కార్యక్రమాన్ని నిర్వహించి 13వ బూత్ అధ్యక్షుడు కోమాండ్ల సప్తగిరి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపెల్లి నర్సింహరాములు, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేసు శ్రీనివాస్, కొపెల్లి రాజు, కల్లచర్ల రామంజనేయ, కంబంపాటి ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## అట్టుడికిపోతున్న సరిహద్దులు..

# తెలంగాణలోకి మావోలు..?

**మొదటి పేజి తరువాయి :**

స్పెషల్ పోలీస్ పార్టీ బలగాలు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నాయి. కొద్ది రోజుల క్రితం మావోయిస్టు నక్సల్స్ ఒకటి రెండు బలగాలు తెలంగాణలోకి అడుగు పెట్టినట్లు..? ఇంటలిజన్స్ వర్గాలు పేర్కొంటున్నాయి. మరికొన్ని దారుల్లో తెలంగాణలోకి వచ్చేందుకు నక్సల్స్ దళాలు ప్రయత్నిస్తున్నట్లు పోలీస్ అధికారులకు పక్కా సమాచారం ఉంది. ఆ పరివాహక ప్రాంతాలలో పోలీసులు మావోయిస్టు కొరియర్లతో పాటు సానుభూతి పరులను అదుపులోకి తీసుకుని సమాచారం రాబడుతున్నట్లు తెలుస్తుంది. మరికొన్ని చోట్ల మాజీ నక్సల్స్‌కు స్పెషల్ కౌన్సిలింగ్‌లు ఇస్తున్నట్లు తెలుస్తుంది. కొద్ది రోజులు క్రితం కొమురభీం అసిఫాబాద్ జిల్లా నుండి భద్రాద్రి కొత్త గూడెం చర్ల ప్రాంతాల వరకు పోలీస్ బలగాలు కుంబింగ్ అపరేషన్లు, గ్రామాలలో కార్టన్ సర్చ్‌లు ఇప్పటికి నిర్వహిస్తున్నారు. దీనితో సరిహద్దు ప్రాంతాలలో మావోయిస్టు చర్యలకు పోలీసులు కట్టడి చేయాలని ఆ ప్రాంతంలో స్పెషల్ పార్టీ బలగాలకు ఆధేశాలు జారీ చేసినట్లు తెలిసింది. మావోయిస్టుల విషయంలో ఎన్నికల సందర్భంగా కట్టుదిట్టమైన జాగ్రత్తలు తీసుకోవల్సిందేనని భావించిన పోలీస్ అధికారులు స్పెషల్ అపరేషన్లు కొనసాగిస్తున్నారు. ఇటీవల తాజాగా తెలంగాణ గ్రేహండ్స్ అడిషనల్ డిజిపి విజయ్‌కుమార్ సరిహద్దు ప్రాంతాల్లోని పోలీస్ అధికారులతో ఆయా జిల్లాల కమీషనరేట్ల వారిగా రామగుండం కమీషనరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని ఎన్నికల సందర్భంగా ఉత్తర తెలంగాణ జిల్లాలలో అప్రమత్తంగా ఉండాలని ఉన్నతాధికారులకు సూచనలు ఇచ్చినట్లు తెలిసింది. మావోయిస్టులు దండకారణ్య ప్రాంతంలో కలుపుకున్న మహారాష్ట్రలోని గడిచిరోలి జిల్లా ఇ ంద్రావతి నది పరివాహక ప్రాంతంలో షెల్టర్ తీసుకునే అవకాశాలు ఉన్నాయని, తెలంగాణ పోలీస్ అధికారులు అంచనాలు వేస్తున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు మారువేశంలోనైన ఇంద్రావతి పరివాహక ప్రాంతం నుండి ప్రాణహిత పరివాహక ప్రాంతంలోకి చేరుకునే అవకాశాలు ఉన్నాయని పోలీస్ అధికారులు అభిప్రాయపడినట్లు తెలుస్తుంది. తెలంగాణలో ఎన్నికల సందర్భంగా ఎక్కడ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా స్పెషల్ పార్టీ పోలీస్ బలగాలు డేఘా కళ్లలో నిఘా వేసినప్పటికి ఈ ఎన్నికలలో అధికార బిఆర్ఎస్ పార్టీ, బిజెపి పార్టీల టార్గెట్ నాయకులపైన మావోయిస్టులు ఎక్కడైన దుశ్చర్యలకు పాల్పడడానికి అవకాశం ఉందని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.



# ఇసుక లారీలతో ధ్వంసం అవుతూ.. బండ్ల గాడిలను తలపిస్తున్న రహదారులు

**-నిత్యం ప్రమాదాలు బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న వాహనదారులు -పట్టించుకోని అధికార యంత్రాంగం -ఇంత జరుగుతున్నా ములుగు జిల్లాలో ఎన్‌హెచ్ అధికారులు ఉన్నాట్లా లేనట్లా?**





**ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:**
ములుగు జిల్లాలో 163వ జాతీయ రహదారిపై ఎక్కడ చూసినా గుంతల మయమై పూర్తిగా చెడిపోయింది. ఏటూరునాగారం మండలం చిన్నబోయినపల్లి నుండి వాజేడు వరకు భూమికి సుమారు పది ఫీట్ల ఎత్తు వరకు మట్టి పోసి రోడ్డు నిర్మించడం జరిగింది. ఈ సంవత్సరం అధిక వర్షాలు కురిసి రోడ్ల పక్కన మట్టి కొట్టుకుపోయి సొరంగాలుగా మారాయి. ఏటూరునాగారం వైజంక్షన్ నుండి వెళ్తుండగా జంపన్న వాగుపై నిర్మించిన మూడవ బ్రిడ్జిపైకి చూడటానికి బీటీ రోడ్డు బాగానే కనిపిస్తుంది లోపల మాత్రం సొరంగం పడి కనిపిస్తుంది. పక్కన కోతకు గురై బీటీ రోడ్డుకు లోపలికి కూడా సొరంగం పడి ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయే ప్రమాదం ఉందని రోడ్డుకు ఇరువైపులా ఎక్కడ చూసినా కోతకు గురై కనిపిస్తున్నాయని అదేవిధంగా సైడ్ రోడ్డు ఎత్తుగా ఉన్నందుకు వాహనాలు పడిపోకుండా వేసిన ఛానల్స్, ఆ ఛానల్స్ దాటి మార్జిన్ వరకు రేగి చెట్లు, పిచ్చి మొక్కలు రోడ్డుపైకి వచ్చి ఇసుక లారీలు అధిక లోడ్‌తో రావడంతో రోడ్డంతా గాడీలు పడ్డాయి. ఒకవైపు ముళ్ళ చెట్లు, మరొక వైపు రోడ్డుపై పడిన గాడీల వల్ల ద్విచక్రవాహనదారులు క్రిందపడి గాయాల పాలవుతూ ప్రాణాపాయ స్థితిలోకొ వెళ్ళిపోతున్నా కనీసం తాత్కాలిక మం ్మత్తులైనా చేపట్టడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రకంగా రోడ్డు తయారవ్వడానికి ఏ శాఖకు అందాల్సిన ముడుపులు వారికి అందడంతో అధిక లోడ్‌తో వచ్చిన లారీల వల్ల రోడ్లు పూర్తిగా ధ్వంసం అ య్యి ప్రాణాలు పోతున్నా ఎన్‌హెచ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని, అధికారులపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రూ.20కోట్లు.. దుబ్బపనులు

**-గిరిజనులు అమాయకత్వాన్ని చూసి అధ్వానంగా రోడ్డు -ఒడ్డిగూడెం నుండి లింగాల వరకు ఈ ఏడాది అధికారులు పరిశీలన లేదని ఆరోపణలు -నిధుల దుర్వినియోగం ఇష్టారాజ్యంగా పనులు**



**మేడారం, ప్రభాతవార్త :**
ఆదివాసీ గిరిజనులు నివసిస్తున్న గ్రామాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్ల నిర్మాణం కోసం కోట్లాది రూపాయలను మంజూరు చేసింది. ఈ క్రమంలోనే తాడ్వాయి మండలం ఒడ్డిగూడెం నుండి లింగాల వరకు రోడ్డు వెడల్పు చేసేందుకు రూ. 20కోట్ల నిధులను మంజూరు చేసింది. పనులు చేపట్టిన కాంట్రాక్టర్ పనులను 15 రోజుల క్రితం ప్రారంభించి ముమ్మరంగా చేస్తున్నారు. కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన పనులు ముమ్మరంగా చేస్తున్నప్పటికి పనుల్లో ఏ మాత్రం నాణ్యత పాటించకపోవడం విడ్డూరంగా ఉందంటు న్నారు. అడవి గ్రామాల్లో నివసిస్తున్న గిరిజన ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని పనులు ఇష్టారాజ్యంగా నడుస్తున్నాయి. అంతేకాకుండా నెల రోజులుగా నడుస్తున్న పనులకు గాను సంబంధిత శాఖ అధికారులు పనులను పరిశీలించిన దాఖలాలు లేవంటున్నారు. గిరిజనులకు రోడ్డు నిర్మాణ సౌకర్యం కోసం మేడారం మహాజాతర సమీపిస్తున్నందున లింగాల ఏరియా నుండి వందలాది వాహనాలు మేడారం వస్తున్నారని ఆ భక్తుల సౌకర్యం కోసం రోడ్డు సౌకర్యం దోహదపడుతుందని గత ఏడాది క్రితమే ప్రభుత్వం ఆలోచించింది. ఈ ఏడాది నవంబర్ నెలలో రోడ్డును మంజూరు చేసి నిధులు ఇచ్చి పనులు చేపట్టింది. గి ం మూలంగా దుబ్బ బాగా లేస్తుంది. దీంతో సమీప గ్రామాల గిరిజనులకు ఊపిరి ఆడక ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. దుబ్బంతా లేచి ఇండ్లల్లోకి పోతుందని ఆరోపిస్తున్నారు.

# రాష్ట్రాభివృద్ధికై బీఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావాలి: ఎంపిపి వేములపల్లి



**ఖానాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త**
రాష్ట్రం మరింత అభివృద్ధిలో కొనసాగాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ అధికారంలోకి తెచ్చుకోవాలని ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలో పెద్ది గెలుపు కోరుతూ ఆదివారం పెద్దమ్మగడ్డ గ్రామంలో ఎంపిపి వేములపల్లి ప్రకాష్‌రావు ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామ బొడ్రాయి వద్ద మొక్కలు చెల్లించి ప్రచార పర్వం ప్రారంభించారు. ప్రతి పేదవాడికి కేసిఆర్ భీమా-బీఆర్ఎస్‌తోనే సాధ్యమన్నారు. చేనేత కార్మికులను గుర్తించి వారికి అండగా ఉంది. తెలంగాణ ప్రభుత్వమన్నారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని కోరారు. అడుగడుగునా పెద్ది చేసిన అభివృద్దే తప్పా మిగతా వారు చేసింది శూన్యమన్నారు. అభివృద్ధి చేసిన నాయకుడిని అక్కున చేర్చుకుందాం, పనిచేయని ప్రతిపక్ష నాయకుని పక్కకు తోలుదామన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటి వైస్ చైర్మన్ దేవినేని వేణుకృష్ణ, ఉపసర్పంచ్ మేడిద కుమార్, సోషల్ మీడియా మండల కన్వీనర్ దాసరి రమేష్, గ్రామ పార్టీ ఉపాధ్యక్షుడు మచ్చిక అశోక్, నాయకులు, పెద్దమ్మగడ్డ గ్రామ పార్టీ ఉపాధ్యక్షులు కుంచం వెంకన్న, వార్డు మెంబర్లు రాజమణి సాంబయ్య, వల్లెపు శ్రీను, నామాల రవి, రంగయ్య, ఓర్సు రవి, కోడూరి స్వామి, బాబు, శ్రీను, దేవేందర్, బిచ్చం కూరపాటి రామ్మూర్తి, ఏకాంబ్రం, మొలుగూరి సురేష్, రవి, మొగిళి, కొత్తూరు రవి, వల్లెపు ఎల్లయ్య, నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఎన్నికల ప్రచార రథాల సందడి





**చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త**
మండలంలోని పలు గ్రామాల రాజకీయ పార్టీల ఎన్నికల ప్రచార రథాలు సందడి చేస్తు న్నాయి. అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కాగానే మండలంలో ఎన్నికల ప్రచారం మొద లైంది. అధికార బిఆర్ఎస్, ప్రతిపక్ష కాంగ్రెస్‌తో పాటు బిఎస్‌పి పార్టీలు చేరికలతో ప్రచారం నిరంతరం కొనసాగిస్తున్నారు. ఎక్కడ చూసిన చేరికల జోరుతో ఎన్నికల వాతావరణ ఊపందుకుంది. దీనికి తోడు మండలంలో ఆయా పార్టీల ఎన్నికల ప్రచార రథాలు తిరుగుతు న్నాయి. ఇప్పటికే బిఎస్‌పి అభ్యర్థి డాక్టర్ గుండాల మదన్‌కుమార్ ఏనుగు గుర్తుతో ఉన్న ప్రచార రథం పది రోజుల ముందు నుండే తిరుగుతోంది. తాజాగా అధికార బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి, ప్రతిపక్ష కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డిల ఎన్నికల ప్రచార వాహనాలు ఊరూరా తిరుగుతున్నాయి. ఇప్పటి వరకు చేరికలు సమావేశాలు ఇంటింటి ప్రచారంతో కొనసాగిన ఎన్నికల వాతావరణం ప్రచార రథాలతో ఒక్కసారిగా ఊపందుకుంది. గ్రామాల్లో ఎక్కడ చూసిన ప్రచార రథాల మైకులు మోగుతున్నాయి. ఆయా పార్టీల అభ్యర్థులు తమ యొక్క మేనిఫెస్టోలను గతంలో చేసిన భవిష్యత్తులో చేయబోయే పనులు అభివృద్ధి వంటి వాటిని వివరిస్తున్నాయి. దీంతో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం రోజు రోజుకు మరింత ఊపందుకుంటుంది. నలుగురు గుమికూడారంటే ఎక్కడ చూసినా ఎన్నికల చర్చే కొనసాగుతుంది. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియ మొదలు కాగానే ఎన్నికల ప్రచారం మరింత తారాస్థాయికి చేరుకోనుంది. ఏదేమైనా ప్రచార రథాలతో పల్లెల్లో ఎన్నికల కోలాహలం కనిపిస్తుంది.

## నేరాలు-దారుణాలు

# బిఆర్ఎస్ హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

**- వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్**



**చెన్నారావుపేట, నవంబర్ 5, ప్రభాతవార్త**
బిఆర్ఎస్ పార్టీ ఇస్తున్న ఎన్నికల హామాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్ అన్నారు. మండలంలోని గొల్లపల్లి గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మెర సతీష్ ఆధ్వర్యంలో ఆదివారం గడప గడపకు కాంగ్రెస్ ప్రచార క్యాక్రమం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న వర్కింగ్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ తొమ్మిదేండ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ చేయని పనులు ఇప్పుడు ఏం చేస్తుందనాు్ర. కేవలం ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు హడావుడి జీవోలు చేస్తుందన్నారు. అభివృద్ధికి కట్టుబడితే గతంలోనే చేయాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి తీరుతామన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీష్, సొసైటి మాజీ వైస్ చైర్మన్ తొగరు చెన్నారెడ్డి, గుగులోతు బాలు, రామచందర్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని బోజర్వు గ్రామంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు రాదారపు బిక్షపతి ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఇందులో ప్రచార బాధ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కారుదిగిన పనికర బీఆర్ఎస్ పార్టీ నాయకులు



**నెక్కొండ నవంబర్ 5, ప్రభాతవార్త**
మండలంలోని పనికర గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బిర్రు ఎల్లయ్య టిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆయనతో పాటు దేసుకుమారస్వామి, బిజెపి ముఖ్య నాయకుడు, కొల చెన్నమల్లు ముదిరాజ్ సంఘం పెద్దమనిషి కుంట రాము, ముదిరాజ్ సంఘం పెద్దమనిషి ఓరుగంటి సదయ్య, ఒకటవ వార్డు నెంబర్ వీరితో పాటు చెరుకు సందీప్, చెరుకు నరేందర్, పైండ్ల మధు, ఈ కార్యక్రమంలో నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, గ్రామ పార్టీ ప్రెసిడెంట్ కొత్త రఘు, సొసైటి డైరెక్టర్ రెడ్డబోయిన కుమారస్వామి, పార్టీ నాయకులు చెరుకు యాకయ్య, కోల లక్ష్మణ్, శ్రీనివాస్‌రెడ్డి, సంజీవరెడ్డి, ఓరుగంటి అనిల్, యూత్ సభ్యులు, చెరుకు శ్రవణ్, ఓరుగంటి అఖిల్, రవితేజ, దీపు, నవీన్, వినయ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 11న మాదిగల విశ్వరూప సభను విజయవంతం చేయాలి

**-మాదిగ ఉపకులాల సభ్యులు పెద్ద ఎత్తున హాజరు కావాలి -ముఖ్య అతిథిగా పాల్గొననున్న దేశ ప్రధాని నరేంద్ర మోడీ -ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కేసారపు నరేష్**



**మల్హర్‌రావు, నవంబర్ 5, ప్రభాతవార్త**

ఈనెల 11న జరుగబోయే మాదిగల విశ్వరూప మహసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ మల్హర్‌రావు మండల అధ్యక్షుడు కేసారపు నరేష్ కోరారు. ఈసందర్భంగా ఆదివారం కొయ్యూర్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసారపు నరేష్ మాట్లాడారు. విశ్వరూప మహసభకు మాదిగలు, మాదిగ ఉప కులాలకు చెందిన వారు అత్యధిక సంఖ్యలో హాజరు కావాలాని కోరారు. ఇట్టి సభకు ముఖ్య అతిధులుగా ప్రధాని నరేంద్ర మోడీ హాజరు కానున్నారని తెలిపారు. కావున మండలంలో ఉన్న సండంధీకులంతా పెద్ద ఎత్తున హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ బొల్లి బాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బట్టు విజయ్ కుమార్ మాదిగ, మహజన సోషలీస్ట్ పార్టీ భూపాలపల్లి డివిజన్ ఇంచార్జ్ గాజుల భిక్షపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ భూపాలపల్లి డివిజన్ ఇంచార్జ్ అంతకుల సురేష్ మాదిగ, యువసేన జిల్లా ఇంచార్జ్ మంద తిరుపతి మాదిగ, కాటారం డివిజన్ ఇంచార్జ్ చంద్రగిరి అశోక్ మాదిగ, కాటారం మండల అధ్యక్షుడు మంతె చిరంజీవి మాదిగ, ఎమార్పీఎస్ సీనీయర్ నాయకులు మంతెన సమ్మయ్య మాదిగ, విద్యార్థి సంఘం నాయకలు ఇందారపు సిద్ధు మాదిగ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..

**-బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ -పెద్దతూండ్ల నుండి బిఆర్ఎస్‌లోకి భారీ చేరికలు**



**మల్హర్‌రావు, నవంబర్ 5, ప్రభాతవార్త**

ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీకి షాక్ ఇస్తూ మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు తాళ్ల రాజేందర్, తోట స్వామి, యూత్ కాంగ్రెస్ మండల సీనీయర్ నాయకులు తాళ్ల రవీందర్‌తో పాటు సుమారు 100మంది కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సమక్షంలో పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పుట్ట మధూకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధిరి చూసి బిఆర్ఎస్‌లోకి రావడం జరిగిందని, అభివృద్ధి సేవ చేసే బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు అండగా నిలిచి ఆయన గెలుపు కోసం పని చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి, రైతు బంధు మండల సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాస రావు, మండల యూత్ అధ్యక్షుడు జాగరి హరీష్, మండల నాయకులు వాల యాదగిరి రావు, పెద్దతూండ్ల సర్పంచ్ విజయ-నాగేశ్వర రావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నారా రమేష్, యూత్ నాయకులు అజ్మీరా బాలాజీ, మండల యూత్ ఉపాధ్యక్షులు బండ రాజు, నాయకులు తొగరి శ్రీను, గ్రామ యూత్ అధ్యక్షుడు రఘువరణ్‌తో పాటు బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌లో పలువురి చేరిక..



**చిట్యాల, నవంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని చైన్‌పాకకు చెందిన బిజేపి, అనుబంధం ఏబీవిపీలకు చెందిన పలువురు సీనీయర్ నాయకులు భారత రాష్ట్ర సమితిలో చేరారు. జడ్పీటీసీ గొర్రె సాగర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో చేనుపాక ఏబీవీపి జిల్లా మాజీ కో-కన్వీనర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు పొన్నాల శశికాంత్, పొన్నాల శ్యామ్ కుమార్, నాయకులు బండి నరసయ్య, కొంకరడ మొండయ్య, చంద్రయ్య, ఉయ్యాల కొమురయ్య, మేకల రాములు, రాజు. వెంచరామి గ్రామానికి చెందిన నాగుల తిరుపతి, గుర్రం రాజేందర్, చెట్టుకూరి అశోక్‌లు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మడికొండ రవీందర్ రావు, సీనీయర్ నాయకులు అల్లం రవీందర్, పిట్ట సురేష్ బాబు, సర్పంచ్ మల్లేష్, ఎంపీటీసీ సుజాత-రాజు, గ్రామశాఖ అధ్యక్షుడు మోరే ధర్మరాజు, నాయకులు కచ్చు శ్రీనివాస్, బొమ్మ శరత్ బాబు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజేపి ఎన్నికల ప్రచారం..



**చిట్యాల, నవంబర్ 5, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికల్లో భూపాలపల్లి బిజేపి పార్టీ అభ్యర్థి డాక్టర్ చందుపట్ల కీర్తిరెడ్డిని గెలిపించాలని ఆదివారం సాయంత్రం మండలకేంద్రంలో కళాకారులు ఆటపాటలతో కళాజాత కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ మాట్లాడారు. పేద ప్రజల సంక్షేమం కోసం ప్రధానీ నరేంద్ర మోడీ దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నింఆపడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు పార్టీని ఆదరించి అభ్యర్థులను గెలిపిస్తే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి కీర్తిరెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో బిజేపి మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, నాయకులు మైదం శ్రీకాంత్, గుండ మణికుమార్, గజనాల రవీందర్, శ్రీహరి, కార్యకర్తలు, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# అండగా ఉంటా.. అధైర్య పడకండి..

**-పరామర్శలో చల్ల నారాయణ రెడ్డి**



**మల్హర్‌రావు, నవంబర్ 5, ప్రభాతవార్త**

మండలంలోని ఇప్పలపల్లి సర్పంచ్ అక్కల రాజేశ్వరి భర్త కత్తెరసాల ఇటీవలే మరణించగా విజయం తెలుసుకున్న కాటారం పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి కత్తెరసాల దశదిన కర్మకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యలకు ధైర్యం కల్పించారు. అదేవిధంగా కొయ్యూర్ సర్పంచ్ సిద్ధి లింగయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని త్వరగా కోలుకోవాలని కోరారు. ఈపరామర్శలో యాదవ సంఘం మండల అధ్యక్షుడు బొంతల రాజు, రాగం ఐలయ్య, ప్రజాప్రతినిధులు, ఉన్నారు.




# బిఆర్ఎస్ అభ్యర్థి రమణా రెడ్డి గెలుపు ఖాయం..

**-చిట్యాల జడ్పీటీసీ గొర్రె సాగర్**



**చిట్యాల, నవంబర్ 5, ప్రభాతవార్త**

భూపాలపల్లి నియోజకవర్గం భారత రాష్ట్ర సమితి అభ్యర్థి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి గెలుపు ఖాయమని జడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని వెంచరామి గ్రామ శివారు కురుమపల్లిలో బిఆర్ఎస్ శ్రేణులు ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ సాగర్ హాజరై మాట్లాడారు. భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు సిఎం కేసిఆరన చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి, ఓటర్లను అభ్యర్థించాడు. ప్రతిపక్ష పార్టీలు ఎన్ని కుయుక్తులు పన్నినా గండ్ర వెంకటరమణా రెడ్డి గెలుపును అడ్డుకోలేరని వారు స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యధిక మెజార్టీ కోసం కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొత్తూరి రాజిరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ మడికొండ రవీందర్ రావు, సీనీయర్ నాయకులు అల్లం రవీందర్, పిట్ట సురేష్ బాబు, సర్పంచ్ మల్లేష్, ఎంపిటీసీ సుజాత రాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు మోరే ధర్మరాజు, నాయకులు కచ్చు శ్రీనివాస్, బొమ్మ శరత్ బాబు, మహిళలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే గౌడ సంఘాల అభివృద్ధి..

**-గత ప్రభుత్వం గౌడ కులస్థులకు ఎలాంటి సహకారం అందించలేదు**

**-గౌడ సంఘం ప్రసిడెంట్ బొబ్బిలి రాజు గౌడ్**



**మల్హర్‌రావు, నవంబర్ 5, ప్రభాతవార్త**

మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన గౌడ సమ్మేళనంలో గౌడ సంఘం అధ్యక్షుడు బొబ్బిలి రాజు గౌడ్ మాట్లాడారు. గత ప్రభుత్వం గౌడ కులస్థులకు ఎలాంటి సహకారం అందించలేదరి, కేవలం చనిపోయిన తర్వాత వచ్చే పరిహారం గురించి మాత్రమే మాట్లాడారని అన్నారు. గౌడ వృత్తికి సంబంధించి ఎలాంటి పరికరాలు గానీ, వాహనాలు గానీ అందించలేదని విమర్శించారు. కాంగ్రెస్ మేనిఫేస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీ హామీల గురించి వారు వివరించారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ తిర్రి సమ్మయ్య గౌడ్, స్థానిక వార్డు సభ్యుడు బండి స్వామి, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.




# పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సదస్సును విజయవంతం చేయాలి

ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ:
ఈ నెల 11వ తేదిన తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ జరిపే సదస్సును విజయవంతం చేయాలని తెలంగాణ పీపుల్స్ మూమెంట్ ఉమ్మడి వరంగల్ జిల్లా కన్వీనర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ అన్నారు. ఆదివారం తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 11 తేదిన నక్కల గుట్టలోని కాకతీయ హరితహోటల్‌లో గల ఏకశిల హాలులో జరిగే సదస్సును విజయవంతం చేయడానికి ఉమ్మడి వరంగల్‌జిల్లా కన్వీనర్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన సదస్సు బాల సముద్రంలోని వారి స్వగృహంలో ఉమ్మడి వరంగల్‌జిల్లా తెలంగాణ ఉద్యమకారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని కరపత్రం విడుదల చేశారు. ఈ కారయక్రమంలో బి.రమాదేవి, పులి అరుణ, నల్లెల్ల రాజయ్య, గురిమిల్ల రాజు కాంపెల్లి ప్రవీణ్, యం రమేష్, తంపుల మొగిళి, ఎ.రాములు, జనగామ



కుమారస్వామి, కొమురయ్య, రావర్ల బాలరాజు, మిద్దెపాక ఎల్లయ్య, బాదావత్ రాజు, ఎ.రవీందర్, కేదల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అండగా నిలబడ్డ వారికే మా మద్దతు

– స్పష్టం చేసిన పన్యానాయక్‌తండా నాయకులు



రాయపర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త
మండలంలోని పన్యానాయక్‌తండాకు చెందిన యువకులు ఆదివారం పన్యానాయక్‌తండ యువజన సంఘం నాల్గవ ఆత్మీయ సమ్మేళనం ఆదివారం హైదరాబాద్‌లో నారాపల్లిలో భాగ్యనగర్ నందనవనం గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా తండా యువజన సంఘం అధ్యక్షునిగా భూక్య జైసింగ్‌నాయక్‌ఉ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తండాలోని సమస్యలను పరిష్కరించుకోవడం కోసం యువకులు ఏకం కావడం జరిగిందని వారన్నారు. యువకులను ఎవరైతే పట్టించుకుంటారో వారికే మా మద్దతు ఉంటుందని వారన్నారు. డిగ్రీ చేసి హైదరాబాద్‌లో అడ్డా కూలీలుగా పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్నామని, ఎటువంటి ఉపాధి అవకాశాలను ఇంత వరకు గెలిచిన నాయకులు చూపించకుండా గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ దగ్గర చదువు, సామార్థ్యం ఉందని తమకు ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందిస్తే చిన్న చిన్న పరిశమలు ఏర్పాటు చేసుకొని ఎదగగలమని వారు తెలిపారు. తండావాసులకు ఎవరైతే అండగా ఉంటారో వారికి తమ మద్దతు ఉంటుందని అన్నారు. ఈ సమావేశంలో సునావత్ నెహ్రూనాయక్, భూక్య రాజు, నాయక్, డాక్టర్ భూక్యా రాజారాంనాయక్, భూక్య రణధీర్సింగ్, బాదావత్ బాలునాయక్, ఆంగోతు నరేందర్, భూక్య సతంతోష్, సునావత్ సోములు, భూక్య బాల్సింగ్, సునావత్ మహేందర్, సునావత్ హరికృష్ణ, భూక్య సురేష్, భూక్య దేవేందర్,, సునావత్ రాజేందర్, భూక్య రాజేందర్, సునావత్ కిట్టునాయక్, భూక్య ప్రశాంత్‌నాయక్, సునావత్ నరేందర్‌నాయక్, సునావత్ సుధాకర్‌నాయక్, సబావట్ రవినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



రాయపర్తి, నవంబర్ 5, ప్రభాతవారతన
మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాలకుర్తి వెంకటేష్ కూతురు సుకన్య అనారోగ్యంతో మరణించగా ఆదివారం వారి కుటుంబ సభ్యులను ఎర్రబెల్లి చరిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుదీర్‌రెడ్డి, ఎండి నయీం, వనజారాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రిసిటి ఉద్యోగుల సర్వసభ్య సమావేశం



రాయపర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త
వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో ఎలక్ట్రిసిటి డివిజన్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ సర్వ సభ్య సమావేశం ఆదివారం డివిజన్ ప్రెసిడెంట్ వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వరంగల్ జిల్లా సెక్రటరీ మేడి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ డి.బాబురావు, వరంగల్ రూరల్ డివిజన్ సెక్రటరీ నాగుల సూరిబాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ పంజా కృష్ణ, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీని ఆదరించండి.. అవకాశం ఇవ్వండి



ప్రభాతవార్త– సుబేదారి:
రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని ఆదరించి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా నాయిని రాజేందర్‌రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ఐదవ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమాన్ ఆదివారం నాయిని రాజేందర్‌రెడ్డి తరుపున నిర్వహించిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో అభ్యర్థించారు. ఎమ్మెల్యేగా నాలుగు సార్లు గెలిచిన దాస్యం వినయ్‌భాస్కర్ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం తోడ్పాటు అందించలేదని, పేద ప్రజలకు ఇస్తానని కట్టించిన డబుల్‌బెడ్ రూములు ఇవ్వలేదని, ఆసరా పెన్షన్లు, రేషన్‌కార్డులు, నాళాల ప్రక్రియలో సరైన పద్ధతిలో నిర్వహించినందువలన, వరదలు, వచ్చినప్పుడు ప్రజలు నానా ఇబ్బందులకు గురవ్వడానికి ముఖ్య కారకుడు అని ఆయన ఆరోపించారు. సమస్యలన్నింటికి పరిష్కారం దొరకాలంటే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట డివిజన్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా బిజెపిలోకి వలసలు



పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త
పరకాల నియోజకవర్గ అభివృద్ధి డాక్టర్ కాళీప్రసాద్‌తోనే సాధ్యమని నమ్మి బిఆర్ఎస్ పార్టీకి రాజీనామాలు చేసి బిజెపిలో చేరుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి తొలి బీసీ సీఎం అభ్యర్థిగా ప్రకటన చేయడంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు రాజీనామాలు చేస బిజెపిలో చేరుతున్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి సమక్షంలో మండలంలోని మల్లక్కపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ బొజ్జం సునీత శ్రీనివాస్ పట్టణంలోని రాజీపేటకు చెందిన బిఆర్ఎస్ కార్యకర్తలు ఆ పార్టీలకు రాజీనామా చేసి మొలుగూరి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు ప్రాముఖ్యత ఇస్తున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు. బిజెపితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని భావించిన బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు ఆ పార్టీలను వీడి బిజెపిలో చేరుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు కాచం గురుప్రసాద్, దేవునూరి మేఘనాథ్, పట్టణ అధ్యక్షులు మార్త బిక్షపతి, బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్, నార్లాపూర్ మాజీ ఎంపిటిసి బండ రవీందర్, మాజీ ఎంపిటిసి కందికొండ ధనంజయ్, బలబద్ర రాజు, మందా రామేశ్వర్, చెరుపల్లి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి చేసే బిఆర్ఎస్‌కు ఓటు వేయండి

– 12వ వార్డు కౌన్సిలర్ బండి రాణి సదానందం



పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త
అభివృద్ధి చేసే బిఆర్ఎస్ పార్టీకే ఓటు వేయాలని కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మి మోస పోవద్దని బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి ఓటు వేసి గెలిపించాలని మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్ బండి సదానందం ప్రజలను కోరారు. ఎన్నికల ప్రచారంలో ఆదివారం పరకాల పట్టణం 12వ వార్డులో ఆమె స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వార్డులో మహిళలకు బిఆర్ఎస్ పథకాలను వివరించారు. పార్టీ మానిఫెస్టోపై అవగాహన కల్పించారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత మాటలు నమ్మవద్దని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విజన్ ఉన్న నాయకుడు అని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వ ఎమ్మెల్యే ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు సక్రమంగా ప్రజలకు చేరుతున్నాయన్నారు. ఈ ఎన్నికల్లో కేసిఆర్ మేనిఫెస్టో గ్యాస్ సిలిండర్ 400 రూపాయలు ప్రతి కుటుంబానికి బీమా పథకం, ఆసరా పెన్షన్లు పెరుగుదల ఇలాంటి సంక్షేమ కార్యక్రమాల వల్ల ప్రజలందరు కూడా సుఖసంతోషాలతో ఉంటారని తెలిపారు. పరకాల నియోజకవర్గంలో చల్లా ధర్మారెడ్డి తప్పకుండా అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నారని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మాజీ మహిళా అధ్యక్షురాలు గంటా కళావతి, వార్డు అధ్యక్షుడు అవినాష్‌గౌడ్, బండి సమ్మయ్యగౌడ్, రమేష్, రాజు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు

–బిజెపి నుండి బిఆర్ఎస్‌లో చేరిన యువకులు



పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త
సీఎం కేసిఆర్ జనరంజక పాలన చూసి బిఆర్ఎస్‌లోకి వలసలు కొనసాగుతున్నాయని పరకాల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం దామెర మండలంలోని పులుకుర్తి గ్రామానికి చెందిన బిజెపి నాయకులు పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రగతిపథంలో అగ్రగామిగా నిలిపిన దార్శనిక పాలకుడు సీఎం కేసిఆర్ అని పేర్కొన్నారు. కేసిఆర్ నాయకత్వమే ఈ రాష్ట్రానికి, దేశానికి శరణ్యమన్నారు. బిఆర్ఎస్‌ది అభివృద్ధి సంక్షేమమే ఎజెండా అని పేర్కొన్నారు. ప్రతి పల్లెకు అభివృద్ధి ఫలాలు ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. సీఎం కేసిఆర్ అద్భుతమైన పాలన, రాష్ట్రంలో అమలువుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందని స్పష్టం చేశారు. బిజెపి పార్టీ తెలంగాణ రాష్ట్రంలో ఆదరణ కరువైందని ప్రజలందరు కేసిఆర్ వైపు ఉన్నారని నాయకులందరు కలిసికట్టుగా పని చేయాలని రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయం సాధించబోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిదులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేశాను.. మరోసారి ఆదరించండి

**- బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది**

నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

ఒక్కసారి అవకాశం ఇస్తే ఎంతో అభివృద్ధి చేశానని మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఆయన మండలంలోని నర్సింగాపూర్, ఇటుకాలపల్లి, ఆకులతండా, ఇప్పల్‌తండా, కొండసముద్రం తండా, ఎనుగల్‌తండా, ముత్యాలమ్మతండా పలు గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దిపై బంతిపూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజల ఆశీర్వదంతో 2019లో ఒకసారి అవకాశం ఇవ్వానని దీంతో ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారంతో రూపాయలు వందల కోట్లు నిధులు విడుదల చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో కృషి చేశానన్నారు. ఇంకా ఎంతో చేయాల్సి ఉందని మరొకసారి అవకాశం ఇస్తే నియోజకవర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. కాంగ్రెస్ నాయకులు చెప్పే మాటలను నమ్మకూడదని ముఖ్యమంత్రి కేసిఆర్ బంగారు తెలంగాణే లక్ష్యంగా తొమ్మిదిన్నర ఏండ్ల లక్ష్యంతో ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దారన్నారు. విద్యార్థులు, యువకులు, మహిళలు, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, రైతులు, ఇలా సబ్బండ వర్గాల అభివృద్దే ధ్యేయంగా ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఆదుకున్న గొప్ప వ్యక్తి ముఖ్యమంత్రి కేసిఆర్ అన్నారు. మూడో సారి అవకాశం ఇస్తే రాష్ట్రంతో పాటు నర్సంపేట నియోజకవర్గం మరింత పురోగతి సాధించే అవకాశం ఉందన్నారు. ప్రజల ఆదరాభిమానాలు ఉండి మరోసారి అవకాశం వస్తే ఈ ప్రాంత బిడ్డగా అన్ని వర్గాల ప్రజల అవసరాలను తీర్చడంతో పాటు విద్య, వైద్య, రవాణా, వ్యవసాయ రంగంలో కూడా అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ఐదేళ్లలో వేల కోట్ల రూపాయలు తెచ్చి అభివృద్ధి పనులు చేశానని



ఇంకా కొన్ని పనులు మిగిలి ఉన్నాయని ఈ పనులన్ని పూర్తి కావాలంటే తనకు మరో అవకాశం కావాలన్నారు. నిండు మనసుతో ప్రజలు తనను ఆదరిస్తారనే నమ్మకం ఉందన్నారు. ప్రతిపక్ష నాయకుల మాటలు నమ్మకుండా చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజల పరిస్థితి అధోగతి పాలవుతుందని బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే ప్రజల బ్రతుకులు బంగారు బాటగా నిలుస్తాయని మోసపూరిత వాగ్దానాలను నమ్మకుండా కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.

# కాంగ్రెస్‌ను గెలిపించి సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలి

**-కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం**

**- మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**

దుగ్గొండి, నవంబర్ 5, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధిక సీట్లు సాధించి సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలని నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని ముద్దునూరు, గుడ్డెల్గులపల్లి, మైసంపల్లి, స్వామిరావుపల్లి గ్రామాల్లో ముందుగా ఆలయంలో ఆదివారం పూజలు చేసి ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. అనేక మంది మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికి దొంతి మాధవరెడ్డిని ఆశీర్వదించారు. మాధవరెడ్డి మాట్లాడుతూ



తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ అనేక అక్రమాలు అవినీతి పాలన కొనసాగిస్తుందని ఆయన విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని ఆయన హామి ఇచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలం అయ్యారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నియోజకవర్గ ప్రజలు ఒక్కసారి ఆదరించి మాధవరెడ్డిని గెలిపించాలని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పాలనలో ఎంతో అభివృద్ధి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, చుక్క రమేష్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, మాజీ సర్పంచ్ మాచర్ల దేవేందర్, నర్సంపేట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, నాయకులు, చెన్నూరి కిరణ్‌రెడ్డి, సొదారపు బాలయ్య, బొనగాని ఆగయ్య, పెండ్యాల రాజు, కలిపాక భాస్కర్, పుప్పాల ఎల్లయ్య, దండు శ్రీనివాస్, కొలిపాక భాస్కర్, మట్ట రాజు, వేముల ఇంద్రదేవ్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దికి మద్దతు తెలిపిన వ్యాపార సంస్థలు



నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

పట్టణంలో పెద్దికే మా ఓటు అని చెప్పున్నా వ్యాపార వాణిజ్య సంస్థలు మేదావి వర్గం మద్దతు పలుకుతున్నట్లు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ అన్నారు. ఆదివారం నర్సంపేటలోని పదో వార్డులో పెద్ది సుదర్శన్‌రెడ్డి గెలుపు కొరకై వాణిజ్య వ్యాపార సంస్థలను డాక్టర్స్ మేదావి వర్గాలను పెద్ది సుదర్శన్‌రెడ్డికి మద్దతు తెలిపి ఓటు వేయాలని నాగిశెట్టి పద్మ ప్రసాద్ కోరగా బిఆర్ఎస్ కారు గుర్తుకు మా ఓటు అని ముక్తకంఠంతో తెలిపారు ఈ సందర్భంగా వ్యాపార సంస్థల యువకులు, మేదావులు, డాక్టర్ తప్పకుండా పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఈ సారి అఖండ మెజార్టీతో గెలిపించుకుందామన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ముఖ్య నాయకులు ఎదురబోయిన రామస్వామి, మామిడాల భిక్షపతి, పస్తం ఎల్లస్వామి, పస్తం కృష్ణ, శేర్ల శ్రీనివాస్, దోనాల రవి, వల్లాల జనార్దన్, నాగిశెట్టి ప్రవీణ్, గార్య, శ్రీకాంత్, పస్తం హనుమంతు, పస్తం రాము, నాడెం సాంబయ్య, ఆవుల శ్రీకాంత్, మద్దెల రాజు, శీలం శ్రీను, చల్లా నారాయణ, మానగాని సాంబయ్య, కటకం లక్ష్మీనారాయణ, శ్రీరామోజు రాము, కొలువుల శ్యామ్, కడారి బాలరాజు, కొలువుల హరీష్, ఆడెపు రవీందర్, కడారి నగేష్, ప్రతికంటం మహేష్, పుగా కుమారస్వామి, ఆరెపెల్లి కిరణ్, ఆరెపెల్లి శ్రీను, ఆరెపెల్లి క్రిష్ణ, మారపెల్లి అశోక్, పస్తం అకాష్, శ్యామ్, రాజేందర్, బానోతు సాయి, మల్యాల శ్రీను, తుడుంసాగర్ కంజర్ల ఇస్మాయిల్, సాన శేఖర్, గుగులోతు గణేష్, శీలం రమేష్, తుమ్మ ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ ఏడుపాయే

**- గుండాల మదన్‌కుమార్**



నెక్కొండ, నవంబర్ 5, ప్రభాతవార్త

నెక్కొండ మండలంలోని పనికర గ్రామంలో బిఎస్‌పి నాయకులు ప్రసంగి అధ్యక్షతన బైక్ ర్యాలీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బిఎస్‌పి ఎమ్మెల్యే అభ్యర్థి గుండాల మదన్‌కుమార్ పాల్గొని బైక్ ర్యాలీని ప్రారంభించారు. ఈ బైక్ ర్యాలీ పనికరలో మొదలై దీక్షకుంట్ల, బంజరుపల్లి, అమీన్‌పేట, అప్పారావుపేట మీదుగా నెక్కొండ మండల కేంద్రానికి చేరుకొని అక్కడ ర్యాలీని ఉద్దేశించి బిఎస్‌పి బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి డా.మదన్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి దాదాపుగా పది సంవత్సరాలు అవుతున్న కేసిఆర్ చెప్పిన ఏ హామి పూర్తి చేయలేకపోయారని ఆరోపించారు. మిషన్ భగీరథ పేరుతో 40వేల కోట్లు దుర్వినియోగం జరిగిందని మిషన్ భగీరథ పేరుతో కాంట్రాక్టర్లు బాగుపడ్డారే తప్ప సామాన్య ప్రజలకు ఏమి మేలు జరగలేదన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు బుర్రి సాగర్, మహిళా కన్వీనర్ గాధం స్వప్నయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాసాని రమేష్, గజ్జి దయాకర్ ఒంటరి రాములు, నీయొక్క వర్గ నాయకులు, ప్రవీణ్, లక్క, స్వామి, బిఎస్‌పి పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో శాస్త్రీయ విద్య సాధన కోసం పోరాడుదాం

**- పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు**




నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

విప్లవ విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో ఉచిత, నాణ్యమైన, శాస్త్రీయ విద్య సాధన కోసం విద్యార్థులంతా సంఘటితంగా పోరాడాలని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.నరసింహరావు పిలుపునిచ్చారు. పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నవంబర్ 5 నుండి 11 వరకు విప్లవ విద్యార్థి అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం నర్సంపేట డివిజన్ కేంద్రంలో, మేడపల్లి గ్రామంలో కామ్రేడ్ దుస్సా చేరాలు స్తూపంపై పిడిఎస్‌యు, బిగిపిడికి జెండాలు ఆవిష్కరించి, విప్లవ విద్యార్థి అమరవీరులకు ఘనంగా నివాళ్లర్పించారు. ఈసందర్భంగా బి.నరసింహరావు మాట్లాడుతూ దేశంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో కేసిఆర్ ప్రభుత్వ విద్యారంగా అభివృద్ధిని, విద్యార్థి, యువతకు విద్య, ఉద్యోగ ఉపాధి అవకాశాల కల్పనను పూర్తిగా విస్మరించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో తెలంగాణ విద్యార్థి, యుతకు సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని నరేంద్రమోడి, ఇంటికొక ఉద్యోగంతో పాటు ఉద్యోగం లేని వారికి నెలకు మూడు వేల రూపాయల నిరుద్యోగ బృతి కల్పిస్తానని హామి ఇచ్చిన కేసిఆర్ ప్రభుత్వాలు అధికార పీఠం ఎక్కగానే ఇచ్చిన హామీలన్నీటిని మరిచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యు ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు అలువాల నరేష్, జిల్లా నాయకులు వినయ్, రాజు, సిద్దు, డివిజన్ నాయకులు ఆనంద్, నవీన్, వెంకటేష్, తిరుపతి, హరిబాబు, ప్రశాంత్, వంశీ, అజ్జాన్, అభి, విజయ్, శ్రీధర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాపలా కుక్కలా ఉంటా అన్న కేసిఆర్

**-తెలంగాణ రాష్ట్రంలో కంచె చేను మేసినట్లు అయింది**



నర్సంపేట, నవంబర్ 5, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో కంచె చేను మేసినట్టు అయిందని మున్సిపాలిటీ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని 16వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు తెలియచేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటాను అన్న ముఖ్యమంత్రి కేసిఆర్ మొరగడానికి పనిచేశారు తప్ప కాపలా ఉండలేకపోయారని తెలంగాణ రాష్ట్రంలో కంచె చేను మేసినట్లుగా ఈ రాష్ట్ర బిఆర్ఎస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, ఉపాధ్యక్షులు వేముల సారంగంగౌడ్, కార్యదర్శి గొర్రె నవీన్, మాజీ వార్డు మెంబర్ మేరుగు సాంబయ్య, దండెం రతన్‌కుమార్, మైనార్టీ నాయకులు అయూబ్‌ఖాన్, బాణాల ప్రసన్న, ఇస్లావత్ పద్మాబాయి, దేశలక్ష్మి, దూదల సాంబయ్య, హనుమకొండ ఆనంద్, 22, 23వ డివిజన్ ప్రెసిడెంట్లు కొయ్య శ్రీనివాస్, బాణాల శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## కేసీఆర్ మూడవసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టడం ఖాయం

**అధికార పార్టీతో ఉంటేనే అభివృద్ధి**

**అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా**

**నిస్వార్థంగా సేవ చేసేందుకే మీ వద్దకు వచ్చా**

**కేసిఆర్ ఆశీస్సులతో ములుగును మరింత అభివృద్ధి చేస్తా**

**ములుగు నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి**



ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త : నిస్వార్థంగా ప్రజలకు సేవ చేయడమే లక్ష్యంగా మీ వద్దకు వచ్చానని, నన్ను ఆదరించి గెలిపించాలని ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. ములుగు మండలంలోని అంకన్నగూడెం, సర్వాపురం, పెగడపల్లి, దుబ్బగూడెం, రాయినిగూడెం, కొత్తూరు, పంచోత్కులపల్లి, కాశిందేవిపేట, రామయ్య పల్లె, కన్నాయిగూడెం, రాంనగర్ తండ, జంగాల పల్లె తదితర గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి ఆదివారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల కోసం ఉద్యమ పోరులో తల్లిదండ్రులు తమ ప్రాణాలర్పించారని, వారి బాటలోనే తాను ప్రాణమున్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా కేసిఆర్ మూడవ సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తాడని ఆమె తెలిపారు. ప్రజాసేవ చేసేందుకు కేసిఆర్ తనకు అవకాశం కల్పించాడని, ప్రజలు తనని గెలిపిస్తే ప్రజా సమస్యలన్నీ తీర్చేందుకు కృషి చేస్తానని, మరోసారి ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రేస్ పగటి వేషగాళ్లు మళ్లీ వస్తున్నారని, వాళ్ల మాయమాటలు నమ్మవద్దన్నారు. పక్క రాష్ట్రం చత్తీస్‌ఘడ్‌లో రైతు బందు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ తదితర పథకాలు లేవని, అలాంటి వారు తెలంగాణ రాష్ట్రంలో ఎలా అమలు చేస్తారని అన్నారు. చత్తీస్‌ఘడ్‌లో రూ. 500 మాత్రమే పెన్షన్ ఇస్తున్నారని, మూడోసారి కేసిఆర్ సిఎం కాగానే తెలంగాణలో రూ. 5 వేలు అందిస్తామని తెలిపారు. సౌభాగ్య లక్ష్మీ పథకం కింద రూ. 3 వేలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటామని, ఎన్నికల్లో గెలవగానే ఇల్లు లేని ప్రతి కుటుంబానికి పక్కా ఇల్లు నిర్మిస్తామని హామి ఇచ్చారు. అధికార పార్టీలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని ప్రజలు ఒక్కసారి తనను గెలిపిస్తే అభివృద్ధి అంటే ఎంటో చూపిస్తానని నాగజ్యోతి తెలిపారు. ములుగు ప్రాంతంలోని గిరిజనేతరులకు పోడుపట్టాలతో పాటు అసైన్డ్ భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు మేనిఫెస్టోలో ఈ అవకాశాన్ని పొందుపరిచినట్లు ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. గోదావరి నది నదీ జలాలతో ఈ ప్రాంతం భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు, ప్రజలకు త్రాగునీరు అందించేందుకు కృషి చేస్తానన్నారు. టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ములుగులో దివంగత మంత్రి అజ్మీర చందూలాల్ ఓడిపోయినప్పటికీ ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ములుగు జిల్లాను ఏర్పాటు చేశాడని తెలిపారు. బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిని భారీ మెజార్టీతో గెలిపించుకొని కేసిఆర్‌కు కానుకగా ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ రెడ్కో చైర్మన్, ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ ఏరువా సతీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, మాజీ ఎంపీపీ మసరగాని వినయ్ కుమార్, సీనియర్ నాయకులు సత్యనారాయణ రావు, రాయినిగూడెం గ్రామ అధ్యక్షులు రంజిత్ కుమార్ ఉపాధ్యక్షులు దబ్బగట్ల సాంబయ్య, కొప్పుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కరెంటు వద్దన్న.. కాంగ్రేస్ పార్టీని బొంద పెడదాం

**రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**



ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త : రైతులకు 24 గంటల ఉచిత కరెంటు వద్దన్న కాంగ్రేస్ పార్టీకి ఓటు వేయవద్దని టీఎస్ రెడ్కో చైర్మన్, ములుగు ఎన్నికల ఇంచార్జీ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని కాశిందేవిపేట గ్రామంలో ఆదివారం ఎన్నికల ప్రచారం లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు గంటల కరంటు చాలు అన్న కాంగ్రేస్ పార్టీని ప్రజలు బొంద పెట్టాలని ఆయన పిలుపునిచ్చారు. రైతులకు రుణ మాఫీ చేయవద్దని, రైతు బందు ఇవ్వద్దని ఏకంగా ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేస్తూ, క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ, బిఆర్ఎస్ ప్రభుత్వం రుణమాఫీ చేయడం లేదని రైతు బందు ఇవ్వడం లేదని ప్రజలకు చెబుతున్నారని, కాంగ్రేస్ పార్టీ చేస్తున్న ఈ కుట్రను ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరు గ్యారంటీల పేరుతో ఓట్లు అడిగేందుకు వస్తున్న నాయకులకు సిఎం అభ్యర్థి ఎవరో తేల్చి చెప్పాలని నిలదీయాలని ఆయన తెలిపారు. యాభై ఏళ్ల పాలనలో అభివృద్ధి చేయలేని కాంగ్రేస్ పార్టీ గ్యారంటీ స్కీములతో వస్తున్నారని, వారికి గ్యారంటీ లేదు, వారి స్కీములకు గ్యారంటీ లేదని అన్నారు. వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రేస్ నాయకుల కల్లబొల్లి మాటలు నమ్మవద్దని ఆయన కోరారు. రెండు లక్షల కోట్ల పెట్టుబడులు తెప్పించి హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తే ఐటీ కంపెనీలన్నీ కర్ణాటక తరలించుకుపోయేందుకు కాంగ్రేస్ పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రభుత్వం 22,500 ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిందని, కాంగ్రేస్ హయాంలో పదివేల ఉద్యోగాలు భర్తీ చేయలేదని సతీష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు భవిష్యత్తుకై వీధి వ్యాపారస్తులు లాగా ప్రచారం చేసిన ఉపాధ్యాయులు



మంగపేట రూరల్ ప్రభాతవార్త: మంగపేట మండలం రాజుపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కరరావు, సీనియర్ ఉపాధ్యాయులు గడ్డం శ్రీనివాస్, పాయం వీరనారాయణ ఆధ్వర్యంలో పదవ తరగతికి చదువుతూ పాఠశాలకు సరిగా హాజరు కాని విద్యార్థిని, విద్యార్థుల ఇంటింటికి తిరుగుతూ మెగా ఫోన్ వాడుతూ ప్రచారం నిర్వహించారు. మధ్యాహ్నం భోజనం, సాయంత్రం రాగిజావా సుశిక్షితులైనటువంటి ఉపాధ్యాయుల చేత విద్యాబోధన జరుగుతుందని భవిష్యత్తులో సైన్స్ అండ్ టెక్నాలిజీ వాడుకోవాలంటే కనీసం 10వ తరగతి వరకు చదవాలని జీవితంలో ఎదగాలంటే చదువు ప్రాముఖ్యత ఎంతో ఉందని తల్లిదండ్రులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ ఇచ్చారు. ఉపాధ్యాయులు మెగా ఫోన్ పట్టుకొని తిరగడం పలువురిని ఆశ్చర్యపరిచింది. అందులో ఆదివారం కావడం మారుమూల ప్రాంతాల్లో ఇలా తిరిగి ప్రజలకు అవగాహన కలిగించడం గ్రామంలోని ప్రముఖులు ఉపాధ్యాయుల పనితీరును కొనియాడారు.

## విశ్వకర్మల సభకు అధిక సంఖ్యలో తరలిరావాలి

**-సమస్యల సాధన కోసం అందరూ ఐక్యంగా పోరాడాలి**

**-తెలంగాణ వ్యాప్తంగా విశ్వకర్మలు వెనుకబడుటకు పాలకుల నిర్లక్ష్యమే**

**-జిల్లా అధ్యక్షుడు గాదె అమృతాచారి**



మేడారం, ప్రభాతవార్త : నవంబర్ 8న జరిగే విశ్వకర్మల మహాసభకు తెలంగాణ ప్రాంతం నుండి అధిక సంఖ్యలో తరలి రావాలని ములుగు జిల్లా అధ్యక్షుడు గాదె అమృతాచారి పిలుపునిచ్చారు. సమస్యల సాధన కోసం అందరూ కలిసి ఐక్యంగా పోరాడాలని కోరారు. మేడారంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ .. పూర్వకాలం నుండి పాలకులకు విశ్వకర్మలంటే చులకన భావం ఉందన్నారు. ప్రపంచానికి మొత్తానికి అన్ని వర్గాల ప్రజలు బతుకు దెరువు సాగించేది విశ్వకర్మలతోనేనని గ్రహించాలన్నారు. విశ్వకర్మలు సామాజిక, ఆర్థిక విద్యపరంగా రాజకీయాలలో వెనుక బడి పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నీడ లేక ఎన్నో పేద కుటుంబాలు గుడిసెల్లోనే కాలం వెళ్ళ దీస్తున్నారని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వం విశ్వకర్మలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని హితవు పలికారు. లేని యెడల వచ్చే ఏడాది విశ్వకర్మలంతా ఉద్యమబాట పట్టి అధికార పార్టీని నిలదీస్తామన్నారు.

## రమణక్కపేటలో ఇంటింటి ప్రచారం

**–కాంగ్రెస్ నుంచి 30మంది బిఆర్ఎస్‌లో చేరిక**



మంగపేట రూరల్ ప్రభాతవార్త: మంగపేట మండలం, రమణక్కపేట గ్రామంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు బట్ట సందీప్ ఆధ్వర్యంలో క్లస్టర్స్ ఇన్చార్జిలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వాత్సవాయి శ్రీధర్ వర్మ, పిఎసిఎస్ చైర్మన్ తోట రమేష్, ములుగుజిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బాడిశ నాగ రమేష్, మాజీ వైస్ ఎంపీపీ కొమరం రామ్మూర్తి సమక్షంలో 30మంది కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో రమణక్కపేట బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షులు గుమ్మల వీరస్వామి, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, మండల యువజన విభాగం ఉపాధ్యక్షులు మంచర్ల నరహరి, సీనియర్ నాయకులు మంచర్ల మురళి, గుమ్మల కోటేశ్వరరావు, ఎస్సీ సెల్ మండల ప్రధాన కార్యదర్శి మందాల నాగేందర్, సీనియర్ నాయకులు బోనుగు వెంకటేశ్వర్లు, మాటూరి నాగేంద్రబాబు, లకుమల్ల వెంకటకృష్ణ, ఇల్లందుల సాంబయ్య, మేడ సాయిలు, బేగరాజు, గుండారపు రమేష్, సముద్రపు నాగరాజు, మునిగల మహేష్, సోషల్ మీడియా ఇంచార్జ్ మంచర్ల వంశీ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో 100 చేరిక

**గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బిఆర్ఎస్ అభ్యర్థి నాగజ్యోతి, రెడ్కో చైర్మన్ సతీష్ రెడ్డి**

ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త : ములుగు మండలంలోని రాయినిగూడెంలో కాంగ్రేస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లోకి సుమారు 100 మంది కార్యకర్తలు ఆదివారం చేరారు. పార్టీలో చేరేందుకు వచ్చిన వారిని ములుగు బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, తెలంగాణ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ లో చేరిన వారిలో ఈక లచ్చక్క, గొంది సాంబయ్య, డబ్బగట్ల సమ్మక్క, బిక్కినేని రామారావు, వజ్జ స్వామి, ఆవారి రమాదేవి, బీరబోయిన నారాయణ, దబ్బగట్ల కొమ్మక్క, బుగ్గ రమేష్, పెనుక రచిత, పెనుక సారయ్య, గుండెబోయిన వెంకటేశ్వర్లు, అవుల సాంబయ్య, ఆవుల సారమ్మ, ఆవుల రమ, తక్కళ్లపల్లి తిరుపతి రావు, తవిటి చిన్న పాపన్న, తవిటి సురేష్, అల్లం బాలరాజు, బొజ్జ అనిల్, బొజ్జ యాగమ్మ, బొజ్జ సమ్మయ్య, బొజ్జ శాంతి, వజ్జా సాంబయ్య, వట్టం సమ్మయ్య, బిజ్జ మంగక్క, బిజ్జ నాగేష్, తవిటి లక్ష్మీనారాయణ, తవిటి శ్రీలతతో పాటు పలువురు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్, గ్రామ అధ్యక్షులు, సర్పంచులు, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరిక అబద్ధం



మంగపేట రూరల్ ప్రభాతవార్త: మంగపేట మండలం రాజుపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని శుక్రవారం కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు పేపర్ స్టేట్మెంట్ ఇచ్చారు. అది తట్టుకోలేక ఏం చేయాలో అర్థంకాక అయోమయంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనే ఫోటోలు తీసి బిఆర్ఎస్ పార్టీ వాళ్ళు కాంగ్రెస్‌లోకి చేరారని స్టేట్మెంట్లు ఇస్తున్నారన్నారు. ఇదంతా అబద్ధపు ప్రచారము ఇక్కడున్న ఎమ్మెల్యే రెండు సార్లు గెలిచినా చేసిన అభివృద్ధి ఏమీ లేదని ప్రజలకు తెలిసిందని ఈసారి ములుగు నియోజకవర్గంలో బిఆర్ఎస్ ఎమ్మెల్యే బడే నాగజ్యోతిని గెలిపించడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ వాళ్ళు ఇలాంటి చౌకబారు పనులు మానుకుంటే మంచిదని అన్నారు.

# పరకాలలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా చల్లా ధర్మారెడ్డిని గెలిపించుకుందాం

## ధర్మారెడ్డి విజయంలో యువత ముఖ్య పాత్ర పోషించాలి

*నడికూడ,(ప్రభాతవార్త):*

నడికూడ మండలం చర్లపల్లి గ్రామంలో బీఆర్ఎస్ యూత్ కమిటి సమావేశం మండల యూత్ అధ్యక్షుడు బొల్లారం అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గణపతిరెడ్డి ,సమన్వయ సభ్యుడు బీముడి నాగిరెడ్డి, నడికొండ జయపాల్‌రెడ్డి హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుతో అధికారం లోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ అనగారిన వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కరెంట్, తాగు, సాగు నీటి కోసం తీవ్ర



ఇబ్బందులు పడ్డ విషయం ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. గడిచిన 10 ఏండ్లలోనే సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే నంబర్ వన్‌గా మార్చారన్నారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికీ వివరించి, రాబోయే రోజుల్లో కొత్త మేనిఫెస్టో వివరాలని కూడా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని యూత్ సభ్యులకి వివరించడం జరిగింది. మండల యూత్ నాయ కులు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపి మోసపూరిత హామీలను నమ్మకుండా సామాజిక మాధ్య మాలలో చేసే అసత్య ప్రచారాలను యువత ఎప్పటికప్పుడు తిప్పికొట్టాల న్నారు. అదేవిధంగా పరకాల చరిత్రలో ఎవరూ చేయని అభివృద్ధి చేసి ఎమ్మెల్యే చల్లా తనదైన ముద్ర వేసు కున్నార న్నారు. శాసనసభ్యులుగా బాధ్యత చేపట్టిన నుండి కోట్ల రూపా యాలతో నియోజకవర్గాన్ని అన్ని విదాలుగా చేసిన అభివృద్ధిని యువత ప్రజలకు వివరించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఈ సమావేశంలో పరకాల మార్కెట్ డైరెక్టర్స్ పోచంపల్లి రఘుపతి, తిప్పర్తి ప్రశాంత్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సురాబు శ్రీకాంత్, సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ దోమ పవన్, బీఆర్ఎస్వీ సీనియర్ నాయకులు శివ, నాయకులు, కార్యకర్తలు, యూత్ కమిటి నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లో భారీ చేరికలు

## గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎన్నికల ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

*ములుగు, నవంబర్ 5, (ప్రభాతవార్త) :*

ములుగు జిల్లా కేంద్రంలో సుమారు 200 మంది ముదిరాజులతో పాటు పలువురు వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్‌లో ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో ఆదివారం చేరారు. ములుగు మండలంలోని బండారుపల్లి గ్రామంలో మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నుండి పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వెంకటాపూర్ మండలంలోని తిమ్మాపూర్ గ్రామానికి చెందిన 20 మంది ముదిరాజు కుటుంబాలు మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ చేరారు. బిఆర్ఎస్ పార్టీలో చేరేందుకు వచ్చిన వారికి ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారిలో జినుకు సుదర్శన్, మల్లెబోయిన కొము రయ్య, కట్ల శ్రీనివాస్, బండి సారయ్య, డి. రాజు, కొంతం జడ్జి మెంట్, మండల కనకయ్య, డి.చేరాలు, కనుకుంట్ల కోమల, డి.



కేతమ్మ, బుజ్జం రాజేశ్, పూలు దాసరి రాధిక, మండల సాంబయ్య, చాగర్తి రఘు, ప్రవీణ్, నరేందర్, అనూష, జినుక సుధాకర్, రాజయ్య, కుమార్, బండి బిక్షపతి, కొమురయ్య, కొంతం వెంకట్ రామ్ నర్సయ్య, డి.వెంకటస్వామి, మండల రవీందర్, సదయ్య, శ్రీను, సాంబ య్య, మల్లెబోయిన రాజక్క, కొంతం రమ, కొంతం ధనుంజయ, శ్రీకాంత్, వెంకట్, సారయ్య, సౌందర్య, జినుక కిష్టస్వామి, అన సూర్య, పెండ్యాల శ్రీలత, భాగ్యమ్మ, ప్రసన్న, శ్రీనివాస్, నీరజ, కోమల తదితరులు పాల్గొ న్నారు. బండారుపల్లి గ్రామం నుండి మాజీ సర్పంచ్ రాజు నాయక్ ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ తీర్థం తీసు కున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, లింగాల రమణా రెడ్డి, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య గౌడ్, జడ్పీటీసీ గై రుద్రమ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ భూములు అమ్ముకున్న నాయినికి గుణపాఠం చెప్పాలి

## విద్యార్థులను కొట్టించిన దాస్యంకి గుణపాఠం చెప్పాలి -వరంగల్ పశ్చిమలో ఎమ్మెల్యేగా నేనే గెలుస్తా - ఆత్మీయ సమ్మేళనంలో జంగా రాఘవరెడ్డి

*ప్రభాతవార్త- సుబేదారి:*

యూనివర్సిటి భూములను అమ్ముకున్న నాయిని రాజేందర్‌రెడ్డికి, విద్యార్థులను కొట్టించిన దాస్యం వినయ్‌భాస్కర్‌కు తగిన బుద్ధిచెప్పాలని జంగా రాఘవరెడ్డి అన్నారు. ఆదివారం కాజీపేట ప్యారడైజ్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో జంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు అమ్ముకున్న ఒక అసమర్థుడికి కాంగ్రెస్ టిక్కెట్ ఇచ్చిందని కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికైనా పునరాలోచించాలన్నారు. రాబోయే ఎన్నికల్లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఎమ్మెల్యే గెలుపు నాదేనని మాజీ డీసీసీబీ చైర్మన్



జంగా రాఘవరెడ్డి అన్నారు. నియోజకవర్గ అనుచరులు, కార్యకర్తలతో జంగా రాఘవరెడ్డి అధిష్టానం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ముప్పై ఏళ్లుగా కాంగ్రెస్‌లో పని చేస్తున్నానని బిఆర్ఎస్ పార్టీకి అమ్ముడుపోయిన నాయకుడికి కాంగ్రెస్ టిక్కెట్ కేటాయించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ కోసం ముగ్గురు ఎంపీలతో పార్లమెంట్ సమావేశంలో కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని తీసుకొచ్చిన ఘనత నాదే అన్నారు. కాని స్థానిక ఎమ్మెల్యే దాస్యం కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ రాకపోతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని రాజీనామా పత్రం నా జేబులో ఉందని చెప్పాడు గాని కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గురించి ఎప్పుడు పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్‌ను కష్టకాలంలో ఆదుకున్న వారికే టిక్కెట్ ఇస్తామని రాహుల్‌గాంధీ అప్పట్లో చెప్పారని ఇప్పుడు మాత్రం కొత్తగా కాంగ్రెస్‌లో చేరిన వారికి టిక్కెట్లు ఇచ్చి నాలాంటి సీనియర్ నాయకుడిని అన్యాయం చేశారన్నారు. నాకు ఇండ ి పెండెంట్‌గా పోటీచేసే సత్తా ఉందని కాంగ్రెస్ అధిష్టానం ఇప్పటికైనా ఆలోచించి టిక్కెట్ కేటాయిస్తే తప్పకుండా గెలిచి చూపిస్తానన్నారు. ఒక వేళ టిక్కెట్ ఇవ్వకుంటే ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి పోటీలో ఉంటానని జంగా రాఘవరెడ్డి స్పష్టం చేశారు. తనను ఆశీర్వదించి పశ్చిమ నియోజకవర్గ ప్రజలు గెలిపిస్తే తన సొంత నిధులు రూ.50 కోట్లతో నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రి నిర్మిస్తానని, ప్రతి డివిజన్లో కమ్యూనిటీ హాల్ కట్టిస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మాజీ టౌన్ ప్రెసిడెంట్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు జంగా అభిమానులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణి

*చెన్నారావుపేట, నవంబర్ 5, (ప్రభాతవార్త)*

చెన్నారావుపేట రాజీవ్‌నగర్ కాలనీలో మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు బియ్యం పంపిణి చేశారు. కాలనికి చెందిన చింతం యాకలక్ష్మి ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందింది. ఈ మేరకు విషయం తెలుసుకున్న కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు నన్నెబోయిన రమేష్ ఆధ్వర్యంలో కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కుల పెద్ద బర్ల దేవదాసు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందిక ప్రవీణ్, లక్క విజయ్, కందిక సునిల్, బొల్లెపెల్లి మల్లస్వామి, కొణకటి రమేష్, జంగిలి సమ్మయ్య, సంపత్, నర్సయ్య, టేకుల కుమారస్వామి తదితరులు



ఉన్నారు.

# గ్రీవెన్స్ డే రద్దు

*మహబూబాబాద్, నవంబర్05, ప్రభాతవార్త*

ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌డే ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రద్దు చేయడం జరిగిందని ఎన్నికల ప్రక్రియ పూర్తి అయిన తర్వాత గ్రీవెన్స్‌డే నిర్వహించే తేదీని వెల్లడిస్తామని జిల్లా కలెక్టర్ శశాంక ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు గమనించి తమ విజ్ఞప్తుల ధర ఖాస్తులను అందించేందుకు కలెక్టర్ కార్యాలయానికి రాకూడదని తెలిపారు.

# భలో మంచి రోజు...!

- పంచాంగం కుదిరితే రాజయోగమని ఆశ
- నామినేషన్ వేసేందుకు ముహూర్తం కుదరాలని నేతల ఆతృత
- పండితులు, సిద్ధాంతులు వద్దకు పరుగులు
- ముహూర్త బలంతో విజేతలయ్యేది ఎవరో?

*పరకాల- ప్రభాతవార్త*

ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడం, నామినేషన్లు వేయడానికి రోజులు దగ్గర పడుతుండడంతో అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచే రాజకీయ నాయకులు మంచి ముహూర్తాల కోసం పండితులు, సిద్ధాంతుల వద్దకు పరుగులు పెడుతున్నారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు, చిన్నా చితకా పార్టీ నాయకులు, స్వతంత్ర అభ్యర్థులు ఇలా ప్రతి ఒక్కరికి ఎన్నికల సెంటిమెంట్ ఎకుకవగానే ఉంటుంది. ప్రధానంగా నామినేషన్ వేయడానికి మంచి ముహూర్తంతో పాటు తమ భవితవ్యాన్ని నిర్ణయించే ప్రచారాన్ని ఎప్పుడు ఎక్కడి నుంచి ప్రారంభించాలనే సెంటిమెంట్‌ను వీరంతా ఫాలో అవుతుంటారు.

### ఆరు రోజులే ఛాన్స్....

ఇదిలా ఉండగా ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ నెల 3 నుంచి 10 మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ వేసేందుకు ఎన్నికల కమిషన్ అవకాశం కల్పించింది. ఈ ఆరు రోజుల్లో అభ్యర్థుల జాతకం ప్రకారం తిధి, వార, నక్షత్రం ఆధారంగా సిద్ధాంతులు మంచి రోజులను నిర్ణయిస్తారు. ఈ పద్ధతి ఎప్పటి నుంచి ఆచరణలో ఉంది. ఈ సారి నామినేషన్లకు కేవలం 6 రోజులు మాత్రమే గడువు ఉండగా... వాటిల ఈ నెల 9న ఏకాదశి మంచి రోజులుగా లెక్కలు వేసుకుంటున్నారు. 9న ఏకాదశి గురువారం బలమైన ముహూర్తం ఉండడంతో ఆ రోజు నామినేషన్లు వేస్తే శుభం కలుగుతుందని పండితులు చెబుతున్నారు.

### పేరు, జన్మనక్షత్రం, జాతకమే కీలకం...

అయితే పోటీచేసే అభ్యర్థి పేరు, జన్మనక్షత్రం, జాతకం ప్రకారమే ముహూర్తం నిర్ణయించాల్సి ఉంటుందని పండితులు పేర్కొంటున్నారు. మొత్తం మీద ఈ నాలుగు రోజులు పండితులు, సిద్ధాంతులను రాజకీయ నాయకులు ఊపిరి సలపనివ్వరని తెలుస్తోంది. నామినేషన్ ముహూర్తంతో పాటు ఎన్నికల ప్రచారం ఎప్పుడు, ఎక్కడి నుంచి ప్రారంభించాలనే దానిపై ఇప్పటికే పండితులు సూచించాన విధంగా మొదలు పెట్టారు. ముఖ్యంగా ఎన్నికల ప్రచారం నియోజకవర్గానికి ఈశాన్యం నుంచి ప్రారంభించటం పరిపాటిగా జరుగుతుంది. అయితే ఆ సెంటిమెంట్లు ఎవరిని విజేతలుగా నిలుపుతాయో వేచి చూడాలి.

# బిజెపి, బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి...

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీతక్క

*వెంకటాపూర్, నవంబర్ 5, (ప్రభాతవార్త) :*



మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామంలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల నుండి పలువురు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెన్నోజు సూర్యనారాయణ ఆధ్వర్యంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు వచ్చిన వారిని సీతక్క కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత శ్రమ, కృషి వలన తెలంగాణ కల సాకారం అయిందని, కేసిఆర్ యువకులకు చేసిందేమీ లేదని ఆమె అన్నారు. పార్టీలో చేరిన వారిలో సన్ రైజర్స్ యూత్ గౌరవ అధ్యక్షులు అంతర్గాం సుమన్, లక్ష్మీదేవిపేట గ్రామీణ గ్రంథాలయం అధ్యక్షులు బీరెల్లి మనోజ్, నాయకులు బీరెల్లి సమ్మయ్య, అల్లం రాకేష్, బీరెల్లి రవితేజ, మద్దెల రాజ్ కుమార్, బండ నితిన్, బీరెల్లి అరవింద్, గంధం స్వేచ్ఛా అభిలాష్, పూడిక సాగర్, చిగురు రాకేష్‌లతో పాటు సుమారు 30 మంది యువకులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కట్టెకోళ్ల వెంకటేష్, ఎంపీటీసీ బానోతు భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షులు కొండ తిరుపతి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు నక్క శంకర్, సీనియర్ నాయకులు మద్దెల రమేష్, పాలెపు ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యం

## బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌కు వలసలు... కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి సమక్షంలో చేరికలు

<u>నడికూడ,ప్రభాతవార్త:</u>
పరకాల నియోజకవర్గం నడికూడ మండలం బీఆర్ఎస్ నుండి పరకాల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఆద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.మండలంలోని కంటాత్మకూర్ గ్రామంలో మాల సంఘం నాయకులు 37 కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు.పులిగిల్ల గ్రామంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్‌రెడ్డి మాట్లాడుతూ



రాష్ట్రంతో పాటు పరకాల నియోజక వర్గం అబివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.అనంతరం తెలంగాణ ఉద్యమకారులు,గతంలో కాంగ్రెస్ పార్టీని వదిలి వెళ్లిని వారిని తిరిగి కాంగ్రెస్ పార్టీలోకి రావాలని స్వాగతం పలుకుతూ ఆహ్వానించారు.రాష్ట్ర సాదన కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన ఉద్యమ కారులకు బీఆర్ఎస్ ప్రభుత్వం న్యాయం చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యమ కారులకు గుర్తింపు కార్డుతో పాటు 250 చ.గ ఇంటి స్థలంతో ఇంటి నిర్మాణానికి 5 లక్షలు ఇవ్వడం జరుగుతుంద న్నారు.బీఆర్ఎస్ పార్టీ 10 సంవత్స రాలుగా ప్రజలను మాయ మాటలతో విసుగు చెంది ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతు న్నారన్నారు. ప్రజల చూపు కాంగ్రెస్ వైపు ఉందని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య,నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు బుర్ర దేవేందర్,మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్టేషన్ ఘన్పూర్‌లో గులాబీ జెండా ఎగురవేయాలి

## ప్రజలందరూ అభివృద్ధికి పట్టం కట్టాలి
## ప్రతి కార్యకర్త కంకణ బద్దులై పనియేయాలి
## మనమంతా ఒకే వర్గం అదే కేసీఆర్ వర్గం
## జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి

<u>వేలేరు నవంబర్ 5 ప్రభాతవార్త:</u>
నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి, చేసిన నాయకున్ని చూసి పట్టం కట్టాలని ఎమ్మెల్సీ, జనగామ బిఆరెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. వేలేరు మండలంలోని షోడాశపల్లి గ్రామంలోని అయన నివాసంలో ఆదివారం అన్ని మండలాల ముఖ్య నాయకులతో విస్తృత సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య, ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ కడియం శ్రీహరి హాజ రయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ పల్లా రాజేశ్వరన రెడ్డి వర్గం, రాజన్న వర్గం, కడియం వర్గం తేడా లేకుండా కెసిఆర్ వర్గీయు లమై ముచ్చటగా మూడోసారి టిఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి



ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసనకోవాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రభుత్వ పథకాలను తప్పుదోవ పట్టిస్తున్న ప్రత్యర్థి పార్టీలకు మన ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని తెలియజేశారు. నాయకులు కార్యకర్తలు అంతా పార్టీ అభివృద్ధి కోసం సైనికుల ఐకమత్యంతో కలిసి పనిచేయాలని సూచించారు. అబద్ధాలు, అసత్య ప్రచారాలే ఆయుధాలుగా చేసుకుని ప్రత్యర్థ పార్టీలు బీఆర్ఎస్ పార్టీపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. నమ్ముకున్న వారికి ద్రోహం చేయకుండా పార్టీ కోసం పనిచేసి భారీ మెజారిటీ తీసుకువచ్చిన వారిలో కీలకు పాత్ర పోషించిన వారికి అతి త్వరలో పార్టీలో కీలక బాధ్యతలు అప్ప చెబుతుందని, వారికే పార్టీలో సముచిత స్థానం కల్పించడం జరుగుతుందని అన్నారు. గతంలో అనుచరులు సహకరిస్తామని భారీ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇవ్వడం సంతోషం అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ఎంపీపీలు, జడ్పీటీసీలు, సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డ మెంబర్లు, మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# అరూరి గెలుపును ఏవరు అపలేరు

## ..వర్ధన్నపేటలో భారీ మెజార్టీ దిశగా బిఅర్ఎస్
## ..జిల్లా అధికార ప్రతినిధి అంబాల ఉదయ్ కిరణ్

<u>ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్</u>
వర్ధన్నపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ దూకుడు పెంచి అరూరి గెలుపే అక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు కృషి చేస్తున్నారని వరంగల్ జిల్లా బిఅర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధది అంబాల ఉదయ్ కిరణ్ (రిటైర్డ్ ఎసిపి) అన్నారు. అదివారం ఖిలా వరంగల్ మండలం 43వ డివిజన్ లో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో అయన మాట్లాడుతూ ఇన్నాళ్లు



ప్రజలపై ఏ పట్టింపు లేని కాంగ్రెస్ ఎన్నికలకు ఏ మొహం పెట్టుకొని వస్తుందని అభ్యర్థి ఎవరు అనే విషయంలో ఒకరి కాళు ఒకరు పట్టి గుంజుకొని ఇన్ని రోజులుగా తలమునకలు అయిన కాంగ్రెస్ ఇగ ప్రజలను ఏలా పట్టించుకుంటారు అన్నారు. కాంగ్రెస్ పాలన ఎలాంటిదో నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరని గుర్తు చేశారు. వర్ధన్న పేటలో అరూరి చేసిన అభివృద్ధి, గట్టుమల్లు ఫౌండేషన్ తో నియోజకవర్గంలో చేసిన సహకారం జనం తప్పకుండా మళ్లి బిఆరనఎస్ గెలుపుకు అవకాశం ఇస్తారని అరూరి గెలుపును ఏవరు ఆపలేరని తెలిపారు. కేసిఅర్ ప్రవేశపెట్టిన పథకాలు, గట్టుమల్లు ఫౌండేషన్ సహాకారాలు, చేయూత, నయకాల, కార్యకర్తల కృషితో కారు దూకుడు పెంచిందని, వర్ధన్న పేటలో భారీ మెజార్టీ దిశగా బిఅర్ఎస్ ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు అక్కపెల్లి స్పందన్ గౌడ్ ఎన్నికల ఇంచార్టీ మిద్దెపాక రవిందర్, దోమ రమేష్, ఇల్లందుల రవి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరంగల్ నగర అభివృద్ధి బిజెపి సర్కారుతోనే సాధ్యం

<u>ప్రభాతవార్త- బాలసముద్రం:</u>
వరంగల్ నగర అభివృద్ధి బిజెపి సర్కారుతోనే సాధ్యపడుతుందని నరేంద్రమోడి నాయకత్వంలో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రానుందని బిజెపి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి రావు పద్మ అన్నారు. ఆదివారం 60, 51వ డివిజన్‌లోని ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వరంగల్ పశ్మి నియోజకవర్గంలో బిజెపి కమలం పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమానికి అతిథిగా బిజెపి గోవా రాష్ట్ర శాసన సభ్యులు సంకల్ప్ అమోంకర్, బిజెపి రాష్ట్ర నాయకులు చాడ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా నాయకులు కొలను సంతోష్‌రెడ్డి, దేశిని సదానందంగౌడ్, కందగట్ల సత్యనారాయణ, అమర్నాథ్‌రెడ్డి, 59వ డివిజన్ కార్పొరేటర్ గుజ్జుల వసంత, మహేందర్‌రెడ్డి, చల్లా జైపాల్‌రెడ్డి, విజయలక్ష్మి,



కళ్యాణ్, తరుణ్‌రెడ్డి, గై సారంగపాణి, మదుచంద్రా, సతీష్, వాసుదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## మాజీ ఎమ్మెల్యే మొలుగూరి ఆధ్వర్యంలో బీజేపిలో చేరికలు

<u>నడికూడ,ప్రభాతవార్త:</u>



నడికూడ మండలం చౌటుపర్తి గ్రామంలోని 50 మంది యువకులు మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి ఆద్వర్యంలో బీజేపిలో చేరారు.ఈ సారి పరకాలలో బీజేపి జెండా ఎగరేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అద్యక్షుడు గోగుల రాజిరెడ్డి,రాష్ట్ర నాయకులు మేఘనాద్,జిల్లా ప్రదాన కార్యదర్శి జయంత్ లాల్,బీజేపి సీనియర్ నాయకులు దుబాసి వెంకటస్వామి,రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాజవీరు,పరకాల పట్టణ అద్యక్షుడు మార్త బిక్షపతి,పరకాల మాజీ మున్సిపల్ చైర్మన్ రాజభద్రయ్య,బీజేవైఎమ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎరుకల దివాకర్,బీజేవైఎమ్ మండల అద్యక్షుడు సుధీర్,సురేష్,తదితరులు పాల్గొన్నారు. బీజేపిలో చేరిన యువకులు కరుణాకర్,కుక్కల రాజు,ఓదెల సందీప్, వంగ రాజు,ఓదెల రాకేష్,ప్రవీణ్, రవికుమార్, సంతోష్, రంజిత్, అఖిల్, విజేందర్, రాజేష్ తదితరులున్నారు.

## ఆకస్మిక తనికీల్లో ఎండు గంజాయి పట్టివేత

### ..ఖాజీపేట ఎసిపి డేవిడ్ రాజ్

<u>ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్</u>



ఆకస్మిక తనికీల్లో భాగంగా కాజీపేట రైల్వే స్టేషన్ ముందు ఆటో స్టాండ్ వద్ద అనుమానస్పదంతో తిరుగుతున్న ఒక వ్యక్తి బ్యాగును తనిఖీ చేయగా అందులో ఉన్న 11 కిలోల ఎండు గంజాయిని ఖాజీపేట ఇన్స్పెక్టర్ సార్ల. రాజు, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ జి.బాబులాల్ సిబ్బందితో పట్టుకున్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎంసిపి వివరాలు వెల్లడిస్తూ నిత్యం తనికీల్లో గంజాయి సరఫలా చేస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని వెంటనే ఇద్దరు పంచుల సమక్షంలో అతన్ని విచారించగా అతని పేరు శత్రుదన్ భోగేందర్ మహతో 38గా బీహార్ స్టేట్ అని తెలిపాడు. అతను తన తల్లిదండ్రులు అనారోగ్యంతో ఉన్నందున ఆర్థిక పరిస్థితులు ఆదిగ మించడానికి స్నేహితుడైన సంతోష్ సలహా మేరకు గంజాయి బిజినెస్ చేస్తున్నట్లు ఒప్పుకున్నాడు. ఇతని వద్ద 11 కిలోల గంజాయి విలువ సుమారు 275000 వనరే ఉంటుందని గంజాయిని అతని వద్ద ఒక సెల్ ఫోన్ ను రిమాండ్కు పంపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యమ్రంలో ఎస్సై వంశీకృష్ణ టాస్క్ ఫోర్స్, సంజీవరావు ఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్, సిహెచ్ లలిత కాజీపేట ఎస్సై, కాజీపేట సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు పలు గ్రామాల్లో పర్యటించనున్న కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం

<u>ఎల్కతుర్తి నవంబర్ 5 ప్రభాతవార్త:</u>
ఎల్కతుర్తి మండలంలోని నేడు సూరారం. నారాయనపూర్ గ్రామాల్లో కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ డోర్ టు డోర్ ఇంటింట క్యాన్విసింగ్ ఉంటుందని మండల పార్టీ అద్యక్షులు ఇంద్ర సెనా రెడ్డి తెలిపారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పొన్నం ప్రభాకర్ కార్యక్రమానికి హాజరు కావాలని అన్నారు.

జనగామ వార్త

# కురుమల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం

**- అభివృద్ధి చేసే బాధ్యత నాదీ..**

**ఆదరించండి**

**- ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కురుమలకు గొర్రెలు పంపిణీచేసిన ఏకైక సీఎం కేసీఆర్ అని, కోకాపేటలో వారికోసం భవన నిర్మాణం జరుగుతుందని, కురుమల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ జిల్లాకేంద్రంలోని హైదరాబాద్ రోడ్ సాయిరాం కన్వెన్షన్ హాల్‌లో నియోజకవర్గ కురుమల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ కురుమల ఆత్మీయ భవనానికి కోకాపేటలో స్థలం, నిధులు ఇవ్వడం జరిగిందని, కురుమల కోసం గొర్రెల పెంపకంతో ఆర్థిక పరిపుష్టి కలుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే



కులవృత్తులకు జీవం పోసి ప్రజల ఆర్థికపరిపుష్టి పెంచడంతోపాటు రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములను చేస్తున్నామన్నారు. గొల్ల కురుమలకు బ్రహ్మాండమైన పథకాలను అమలు చేస్తున్నామని, రూ.11వేల కోట్లతో రెండు విడతలుగా గొర్రెలను పంపిణీ చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణఅని ఏకైక సీఎం కేసీఆర్ అన్నారు. జనగామ నియోజకవర్గంలో కూడా కమ్యునిటి హాల్, దేవస్థానం చైర్మన్ తదితర తెలుసునని, తప్పకుండా చేస్తానని తెలిపారు. రాష్ట్రస్థాయి నుంచి గ్రామస్థాయి వరకు కురుమలకు మంచి నాయకత్వం ఉందన్నారు. సీఎం కేసీఆర్ పార్టీలకు అతీతంగా పథకాలను అందచేశారని జనగామలో శాసనసభను శాసించే మంచి నాయకత్వం ఉందన్నారు. కురుమలకు అభివృద్ధి చేసే బాధ్యత నాదని, సీఎం కేసీఆర్‌ను ఆశీర్వదించి తనను భారీ మెజార్టీతో గెలిపించి దీవించాలని కోరారు. అనంతరం కురుమసంగం రాష్ట్ర అధ్యక్షులు ఎగ్గే మల్లేశం మాట్లాడుతూ బీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మద్దతుఇస్తామని, కురుమలంతా కలిసి మద్దతు ఇవ్వాలని తీర్మాణం చేశామని తెలిపారు. పల్లాను స్వయంగా సీఎం కేసీఆర్‌జనగామకు పంపించారని, రాజేవ్వర్‌రెడ్డి రావడం ఈ నియోజకవర్గ ప్రజలకు అదృష్టం అన్నారు. ఎమ్మెల్యే ఐతే రాష్ట్రంలో జనగామకు తప్పకుండా గుర్తింపు వస్తుందని, మన కురుమలందరిని పల్లా కంటికి రెప్పలా కాపాడుకుంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ పల్లా విజయంకోసం అందరు కృషిచేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. కార్యక్రమంలో పల్లాకు గొర్రెపిల్లను కురుమలు బహుకరించి సత్కరించారు.

## కన్నుల పండువగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం

*జఫర్‌గడ్, నవంబరు 5 ప్రభాతవార్త :*



జఫర్‌గడ్ మండలకేంద్రంలోని లక్ష్మీనరసింహస్వామి గుట్ట సన్నిధిలో సీతారామచంద్రస్వామి ఆలయంలోని లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా నిర్వహించారు. మండలకేంద్రంలోని రామాలయం వద్ద బ్రహ్మోత్సవాల్లో భాగంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం వేదపండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవ ప్రబోధకి పారాయణాలు, అనంతరం లక్ష్మీనరసింహస్వామి కళ్యాణాన్ని నిర్వహించారు. కళ్యాణం అనంతరం మండలకేంద్రంలోని పురవీధులలో గరుడ వాహనంపై స్వామివారిని మహిళలు కోలాటాలతో ఘనంగా ఊరేగించారు. పండితులు కృష్ణమాచార్యులు శ్రీనివాసచార్యాలు, వెంకన్నచార్యులు, భక్తులు భిక్షపతి యుగంధర్, రామయ్య, సీతారాములు, హరిశంకర్, భూమేశ్వర్, చిన్న నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

*తరిగొప్పుల, నవంబరు 5 ప్రభాతవార్త :*

మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ మాజీ మండల అధ్యక్షుడు చింతల ఆనంద్ మాదిగ అధ్యక్షతన హైదరాబాద్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభ కరపత్రాలను ఆదివారం విడుదల చేశారు. ఈసందర్భంగా ఎంఎస్‌పీ జాతీయ నాయకుడు చుంచు రాజు మాట్లాడుతూ ఈనెల 11న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జరగబోయే మాదిగల విశ్వరూప మహాసభను విజయవంత చేయడానికి గ్రామాల్లో ఉన్న మాదిగ మాదిగ ఉపకులాలందరూ అధికసంఖ్యలో పాల్గొని లక్షలాదిమందిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా గత 30సంవత్సరాల నుంచి మందకృష్ణ మాదిగ ఉద్యమ పోరాటంలో ఎస్సీ, ఎబీసీడీ వర్గీకరణ సాధించుట చివరి దశలో ఉన్నందున గ్రామాల్లో ఉన్నటువంటి మాదిగలు రాజకీయాలకు అతీతంగా ప్రతీ ఒక్కరూ ఎస్సీ వర్గీకరణ యుద్ధంలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎంఎస్‌పీ జిల్లా నాయకుడు గద్దల కిషోర్‌మాదిగ, కంతి చరణ్‌కుమార్, కొంపెల్లి అంబేద్కర్, యాటెల్లి సుదర్శన్, చింతల వెంకటయ్య, సుదర్శన్, బాబు, ఇస్సాక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

*జఫర్‌గడ్, నవంబరు 5 ప్రభాతవార్త :*



మండలంలోని ఓబు లాపురం ముగ్దుంతండా గ్రామాలకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం జరిగిందని పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు తెలిపారు. కడియం శ్రీహరి నివాసంలో ఓబులాపూర్ గ్రామానికిచెందిన పాక్స్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన అల్గోజు నాగచారి, బానోతు భాస్కర్, బానోతు ప్రవీణ్, సునీల్ బీఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి కడియం ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఓబులాపూర్ గ్రామసర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి, వాంకుడోతు పెద్దశంకర్, అల్గోజు అనిల్, మొగులగాని కుమార్, బానోతు దేవా, డాక్టర్ శ్రీను పాల్గొన్నారు.

# సుత్తెకొడవలి నక్షత్రం గుర్తుకు ఓటువేసి గెలిపించాలి

*బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :*

ప్రజాసమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే ఎర్రజెండా సుత్తె కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సీపీఎం పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్ర జనగామ నియోజకవర్గం సీపీఎం పార్టీ అభ్యర్థిగా జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డిని ప్రకటించారు. ఈసందర్భంగా బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో సీపీఎం కార్యాలయం ముందు జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కనకారెడ్డిని పార్టీ శ్రేణులు శాలువాతో ఘనంగా సాన్మనించి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం



మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్ మాట్లాడుతూ ఏళ్లతరబడి నిరంతరం పోరాటాలు, ఉద్యమాలలో ఉన్నటువంటి జనగామ నియోజకవర్గ అభ్యర్థి అయిన కనకారెడ్డికి ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రావుల రవీందర్‌రెడ్డి, మినలాపురం ఎల్లయ్య, రామగల్ల అశోక్, ఎడబోయిన రవీందర్‌రెడ్డి, కాగిత శ్రీనివాస్‌రెడ్డి, బండకింది బాల నారాయణ, బైరగోని బలరాములు, అన్నెబోయిన శ్రీనివాస్, తాడెం రాములు, అన్నపోయిన రాజు, జేరిపోతుల రవీందర్, సుహాసిని పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదమే కొమ్మూరి బలం

**- స్థానికున్ని గెలిపించుకుందాం..!**

**స్థానికేతరుడిని తరిమేద్దాం..!!**

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి**

**కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*జనగామ టౌన్, నవంబరు 5 ప్రభాతవార్త :*

ప్రజల ఆశీర్వాదమే తన బలమని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ఆదివారం జనగామ పట్టణంలో 1,13, 15, 16, 30వార్డులలో జనగామ నియోజకవర్గ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి గడప గడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఏడవ పథకమైన ఆడబిడ్డల పెళ్లిళ్లకు లక్షరూపాయలతోపాటు తులం బంగారం కూడా ఇస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఇల్లు తప్ప పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జనగామలో ఒక్కరికికూడా డబుల్ బెడ్‌రూం ఇల్లు రాలేదన్నారు. సోనియాగాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు రాష్ట్రం ఏర్పాటు చేసిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న ప్రజలను ఆంధ్రుడు అని సంబోధించిన కేసీఆర్ ఇప్పుడు పల్లారాజేశ్వర్‌రెడ్డి కూడా మనకు



ఆంధ్రుడు కిందనే లెక్క అన్నారు. స్థానికుడిని గెలిపించి స్థానికేతరుడిని మన ప్రాంతం నుంచి తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఏ ఆకాంక్షతో అయితే నీళ్లకోసం నిధులకోసం ఉద్యోగాల కోసం పోరాటం చేశామో ఇప్పుడు అదే కేసీఆర్ మన జనగామ ప్రాంతానికి సంబంధించి నీళ్లను పక్కజిల్లాలకు దోచుకుని పోతున్నాడని తెలిపారు. అప్పుడు ఆంధ్రవాళ్లు దోచుకున్నారని, ఇప్పుడు మన నీళ్లనుపక్క జిల్లా వారు దోచుకపోతున్నారని అన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, దానికోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త సైనికుడి వలె పనిచేయాలన్నారు. బీఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తుందని, కానీ వారి గారడి మాటలు ప్రజలు ఎవరూ నమ్మేస్థితిలో లేరని అన్నారు. ఈ ఇరవైఐదు రోజులు చాలా కీలకం అని, కాంగ్రెస్ పార్టీ గెలుపుకోసం ప్రతీ కార్యకర్త సైనికుడివలే పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు చెంచరాపు శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వై.సత్యనారాయణరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ యర్రమల్ల సుధాకర్, మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ కంచరాములు, చారబుడ్ల దయాకర్‌రెడ్డి, పాక్స్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, మేడ శ్రీనివాస్, చెంచారపు బుచ్చిరెడ్డి, గాదెపాక రాంచందర్,, బొట్లనర్సింగరావు, గంగరబోయిన మల్లేశ్ రామగల్ల అరుణ, విజయ్‌కుమార్, ముస్త్యాల చందర్, బనుక శివరాజ్ యాదవ్, యండి.అన్వర్, ఆకుల వేణుగోపాల్, చెంచారపు కరుణాకర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, బత్తినిశ్రీశైలం, రంగరాజు ప్రవీణ్, గండి దేవయ్య అండాలు, పట్టూరి శ్రీనివాస్, అజారుద్దీన్, రంగురవి, జాయమల్లేశ్, సిద్దులు, మధు, శ్యామ్, గౌస్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

**- కాంగ్రెస్‌పార్టీలో యువకుల చేరిక..:**

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ పట్టణంలోని 5,8,22,23వార్డుల నుంచి వివిధ పార్టీలకు చెందిన అధికసంఖ్యలో యువకులు జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా టీడీపీ నుంచి స్టాలిన్‌తోపాటు యాభైమందికొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా కొమ్మూరి వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# చరిత్రలో ఎక్కడాలేని విధంగా దివ్యాంగులకు పింఛన్లు

- పల్లాకు మద్దతు ప్రకటించిన దివ్యాంగులు

*జనగామ, నవంబరు 5 ప్రభాతవార్త :*

పేద ప్రజలు సంతోషంగా ఉండాలని దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా పెన్షన్లు అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఈసందర్భంగా నియోజకవర్గ వికలాంగులు జనగామ జిల్లాపార్టీ కార్యాలయంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ వాసుదేవరెడ్డి, జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా పల్లా మాట్లాడుతూ దివాంగులు, వికలాంగులు దైవసమానులన్నారు. వారు సమాజంలో చులకన భావానికి గురికాకుండా సగౌరవంతో



బతకాలని ప్రభుత్వం పెన్షన్లు అందిస్తుందన్నారు. పదేళ్లలో ఎంతో అభివృద్ధి సాధించుకున్నామని, ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణ రాషంలో జరిగిందని అన్నారు. గడప గడపకు సంక్షేమ పథకాలు అందాయని తెలిపారు. ఈసందర్భంగా బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ భరోసా పథకాలను వివరించారు. దివ్యాంగుల పెన్షన్ ఆరువేలకు పెంపు, ప్రతీ పేద మహిళకు నెలకు 3వేలు ఆసరా పెన్షన్లు పెంపు నెలకు 5016, రైతుబంధు ఎకరానికి రూ.16వేలు, కేసీఆర్ ఆరోగ్యరక్ష ద్వారా రూ.15లక్షలు, గ్యాస్ సిలిండర్ 400రూపాయలు ఇలా ఇంకెన్నో పథకాలు అందిస్తున్నది ఒక్క బీఆర్ఎస్ పార్టీనేనన్నారు. అనంతరం ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య, రాష్ట్ర దివ్యాంగుల చైర్మన్ వాసుదేవరెడ్డి, జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడి మాట్లాడుతూ పదేళ్లలో ఎంతో అభివృద్ధి సాధించుకున్నామని, గడప గడపకు సంక్షేమ పథకాలు అందాయని, జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలన్నారు. కార్యక్రమంలో జనగామ నియోజకవర్గ వికలాంగులు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబానికి ఆర్థికసాయం

*తరిగొప్పుల, నవంబరు 5 ప్రభాతవార్త :*



మండలంలోని అబ్దుల్‌నాగారం గ్రామంలో సుంకరి చంద్రమ్మ అనారోగ్యంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశానుసారం గ్రామశాఖ అధ్యక్షుడు భోగ శ్రీనివాస్ రూ.5వేలు, తెలంగాణ విత్తనాభివృద్ధి సంస్థ మాజీ డైరెక్టర్ అర్జుల సంపత్‌రెడ్డి రూ.5వేలు ఆర్థికసాయంను బాధిత కుటుంబ సభ్యులకు అందచేసి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ముద్దసాని వెంకట్‌రెడ్డి, పాండ్యాల రమేష్,తాళ్లపల్లి రాజేవ్వర్, వంగ భీమయ్య, నీల సంపత్, భాషబోయిన రాజు, మూల ఆనందం, గౌస్‌పాషా, మహిపాల్‌రెడ్డి, ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ భవన్‌లో బీఫామ్ అందుకున్న సింగపురం ఇందిర

*చిల్పూర్, నవంబరు 5 ప్రభాతవార్త :*

గాంధీభవన్‌లో ఏఐసీసీ కార్యదర్శి రోహిత్ చౌదరి చేతుల మీదుగా స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర బీఫామ్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీనాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

*జఫర్‌గడ్, నవంబరు 5 ప్రభాతవార్త :*

సీపీఎం పార్టీ గుడిసెల కమిటీ ఆధ్వర్యంలో మృతుడికుటుంబానికి ఆర్థికసాయం అందచేశారు. మండలకేంద్రంలోని సీపీఎం పార్టీ పోరాట ఫలితంగా ఏర్పాటైన గుడిసెలో నివాసం ఉంటున్న ఆకోజు రజిత భర్త లక్ష్మణచారి ఇటీవల మృతిచెందగా మృతుడి కుటుంబాన్ని ఆదివారం సీపీఎంపార్టీ గుడిసెల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రూ.5వేలు ఆర్థికసాయంను మృతుడి భార్యకు అందచేశారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కాట సుధాకర్, సీపీఎం గుడిసెల కమిటీ కార్యదర్శి తాటికాయల రేణుక, గుడిసె వాసులు శోభ, ముత్యాల కోమల, భిక్షపతి పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లో చేరిక

*పాలకుర్తి, నవంబరు 5 ప్రభాతవార్త :*

కొడకండ్ల మండలం నీలిబండ తండా గ్రామ కాంగ్రెస్ పార్ట నుంచి ఆదివారం యువకులు మండలపార్టీ అధ్యక్షులు సిందె రామోజీ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో గుగులోతు నిఖిల్, సోమన్న, రాధశ్యామ్‌కుమార్, నితిన్, నరేష్, సోమేశన చేరారు. ఈకార్యక్రమంలో పేరం రాము, వెంకటేశ్వర్‌రావు, రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు దేశగాని సతీష్, వెంకటనారాయణ, దూలం సతీష్, దేవస్థాన కమటీ డైరెక్టర్ కోటగిరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పాలకుర్తి కాంగ్రెస్ పార్టీలో చేరికల జోష్

*పాలకుర్తి, నవంబరు 5 ప్రభాతవార్త :*

పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీల చేరికలతో రోజురోజుకు నాయకులు,కార్యకర్తల్లో జోష్ పెరుగుతుంది. ఈసందర్భంగా నియోజక వర్గంలోని రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామానికిచెందిన డప్పు కళాబృందం వారు కాంగ్రెస్ పార్టీలోకి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా పెరుకవేడు గ్రామానికిచెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– కొడకండ్ల మండలం ఏడునూతుల గ్రామానికిచెందిన బీఆర్ఎస్ నాయకులు



ఆదివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెలికట్టె వెంకన్న కీసర సునీల్‌రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గం ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో కుదురుపాక మల్లయ్య, కదారి కొండయ్య లక్ష్మీనారాయణ, వాస ఉపేందర్, కదారి అంజయ్య, బోలోజు నాగచారి, ఎండి.యూసుఫ్, నూకల వెంకన్న, వెలికట్టె వెంకన్న, జీలకర్ర సోమనర్సయ్య, గజ్జల వెంకన్న, వద్ది మురళి ఉన్నారు. కార్యక్రమంలో తాడూరు సోమయ్య, చెన్నబోయిన వెంకన్న, అంజయ్య ఖలీమ్, దొంగరి శ్రీను, శ్రీకాంత్, విజయ్‌కుమార్ పాల్గొన్నారు. అదేవిధంగా మండలకేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కోల రామ్మూర్తి, సలీం సోన్న, రామవరం గ్రామానికి చెందిన ఎస్సీ మాల సామాజిక వర్గానికిచెందిన పదికుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# పాలకుర్తి వార్త

## బీఫామ్‌ను అందుకున్న కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి యశస్విని ఝాన్సీరెడ్డి

*పాలకుర్తి, నవంబరు 5 ప్రభాతవార్త :*



హైదరాబాద్‌లో ఆదివారం గాంధీభవన్‌లో ఏఐసీసీ ఇన్‌చార్జి రోహిత్ చౌదరి, ఏఐసీసీ అబ్జర్వర్ దీప మునిషి చేతుల మీదుగా పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని యశస్విని ఝాన్సీ రెడ్డి బీఫామ్‌ను అందుకున్నారు. ఈసందర్భంగా జరిగినకార్యక్రమంలో పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఆశీర్వదించండి

-ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :*



నియోజకవర్గంలో గత ఐదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కోరారు. బచ్చన్నపేట మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పడమటి కేశ్వాపూర్ గ్రామానికి చెందిన సుమారు 40మంది కాంగ్రెస్ కార్యకర్తలు, యువకులు, ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా పరిష్కారానికి నోచుకోని అనేక సమస్యలను పరిష్కరించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని అన్నారు. గత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని పేర్కొన్నారు.

## సతీష్‌రెడ్డి కుటుంబానికి పరామర్శ

*బచ్చన్నపేట, నవంబరు 5 ప్రభాతవార్త :*

కొడ్వటూరు గ్రామసర్పంచ్ గంగం సతీష్‌రెడ్డి తండ్రి రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన దశదిన కర్మకు జనగామ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బోడకుంటి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్యే టి.రాజయ్య ఆదివారం బచ్చన్నపేట మండలం కొడ్వటూరు గ్రామానికి వచ్చారు. ఈసందర్భంగా రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సతీష్‌రెడ్డిని పరామర్శించారు. స్థానిక నాయకులు రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఇర్రి రమణారెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి

*భూపాలపల్లి, నవంబర్05, ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజక వర్గ ఎంఎల్ఏగా గండ్ర వెంకటరమణారెడ్డిని మరో మారు గెలిపించాలని కోరుతూ కోల్‌బెల్ట్ ప్రాంతంలో ఆదివారం బిఆర్ఎస్ నాయకులు, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని సింగరేణి కార్మికులు నివసిస్తున్న క్రిష్ణకాలనీ, ప్లాట్స్ ఏరియా, మిలినియం క్వార్టర్స్, 1000 క్వార్టర్స్, రామప్ప కాలనీలలో భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య ఆద్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ మానిఫెస్టోను ఇంటింటికి వెళ్లి ఓటర్లకు అందజేసి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్దూ, టీబీజీకేఎస్ బ్రాంచీ వైస్



ప్రసిడెంట్ బడితెల సమ్మయ్య, నాయకులు మెత్కుపల్లి సమ్మిరెడ్డి, బత్తుల వెంకటేశ్వర్లు, గడిపె చక్రపాణి, కొచ్చేర్ల రవికుమార్, దేవరకొండ మదు, దుబాసి రాజం, వాసాల స్వప్న, తిరుపతమ్మ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని రెడ్డికాలనీ 30వ వార్డులో ఆదివారం ఎన్నికల ఇంచార్జీ బస్వరాజు సారయ్య ప్రచారం నిర్వహించారు. సీఎం కేసిఆర్ బలపరచిన బిఆర్ఎస్ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, పట్టణ అద్యక్షులు కటకం జనార్ధన్, నాయకులు పైడిపల్లి రమేష్, మాడ హరీష్‌రెడ్డి, బుర్ర రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రేస్ అభ్యర్ధిని గెలిపించాలని కోరుతూ ప్రచారం

*భూపాలపల్లి, నవంబర్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి నియోజక వర్గ కాంగ్రేస్ అభ్యర్థి గండ్ర సత్యనారాయణరావును గెలిపించాలని కోరుతూ ఆదివారం పట్టణంలోని పలు వార్డులలో నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 20, 21వ వార్డులలో పట్టణ అద్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆద్వర్యంలో ఇంటింటికి వెళ్లి కాంగ్రేస్ అభ్యర్థి హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు. ఈ ప్రచారంలో ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్, కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, చల్ల రేణుక, కుర్మిళ్ల రజిత శ్రీనివాస్, నాయకులు రజనీకాంత్, నగావత్ ప్రభాకర్, నోముల నారాయణ, షేక్ ఇజాజ్, దిలీప్, మట్టేవాడ సురేష్, ఎడ్ల కిష్టయ్య, పిక్కల సారయ్య, అనుఫ్, రాజబాబు, పాష, గుమ్మడి వెంకన్న, బీర్‌చంద్, ముంజాల నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## భూకబ్జాదారులను తరమికొట్టాలి


*భూపాలపల్లి, నవంబర్05, ప్రభాతవార్త*



అమ్ముడుపోయే నాయకులు, భూకబ్జాదారులను ఈ ఎన్నికల్లో తరిమికొట్టాలని భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ఓటర్లను కోరారు. భూపాలపల్లి పట్టణ అద్యక్షులు సామల మదుసూదన్‌రెడ్డి ఆద్వర్యంలో ఆదివారం పట్టణంలోని జంగేడు, ఆకుదారివాడ, ఫక్కిర్‌గడ్డలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భూపాలపల్లిలోని పలు ప్రాంతాలను బొందలగడ్డగా మార్చిన ఘనత మన తెలంగాణ సీఎం కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని చెప్పిన సీఎం కేసిఆర్ మాయ మాటలతో ప్రజలను గారడి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఈ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో నాయకులు ఎరుకల గణపతి, దొంగల రాజేందర్, వేశాల సత్యవతి, దొంగల రాజేందర్, తుమ్మేటి రాంరెడ్డి, కోరే సుధాకర్, కరివేద మనోహర్‌రెడ్డి, ఊరేటి మునేందర్‌రెడ్డి, మందల రఘునాథ్‌రెడ్డి, అజ్మీర సునిత, భాగ్య, గీస సంపత్, బోరం రాజయ్య, వెంకట్రామిరెడ్డి, కంబాల రాజయ్య, నాంపల్లి కుమార్, రాజ్‌కుమార్, నితిన్, సాయి ప్రదీప్‌రెడ్డి, నాగరాజు, రాణి పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో పలువురి చేరిక

*భూపాలపల్లి, నవంబర్05, ప్రభాతవార్త*



భూపాలపల్లి ఎంపిపి మందల లావణ్య విద్యాసాగర్‌రెడ్డి సమక్షంలో ఆదివారం ఎంఎల్‌సి బస్వరాజు సారయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గొర్లవీడు గ్రామానికి చెందిన శ్రీకాంత్, కొనుపుల హరీష్ ఆద్వర్యంలో నాయకులు కండువా కప్పుకున్నారు. బిఆర్ఎస్ నాయకులు పినగాని నర్సయ్య, బొనగాని రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేటవేంకటేశ్వర స్వామి రథోత్సవం

*గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:*

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామికి రథవాహనసేవ పెద్దరథోత్సవం మండల కేంద్రంలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణంలో కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీదేవి భూదేవి సమేత శ్రీవేట వేంకటేశ్వరస్వామి బ్రహోత్సవాలలో భాగంగా దేవాదాయశాఖ, ఆలయకమిటి ఆద్వర్యంలో మర్రిగూడెంలో స్వయంభూగా వెలసిన శ్రీనిలయంలో శ్రీవారి అమ్మవారల కళ్యాణం, తెప్పోత్సవం, శ్రీచక్రస్నానం, 12సేవలతో ముగిసిన అనంతరం అమ్మవారలు, స్వామివారు గార్లకు చేరుకున్నారు. మరుసటి రోజు గరుడవాహనంపై గ్రామోత్సవ సేవ, తదుపరి రోజు శ్రీదేవి, భూదేవి సమేత స్వామివారిని పెద్ద రథోత్సవం నిర్వహించడం ఆనవాయితీ. ఆదివారం స్థానిక ఆలయంలో ఆలయ అర్చకులు రామాయణం రామాచార్యులు స్వామి, అమ్మవారలకు వేదమంత్రోస్చరణాలతో అభిషేకం జరిపించి, పట్టువస్త్రాలు సమర్పించి, పూలమాలలతో ఘనంగా అలంకరించారు. సాయంత్రం పూలమాలలతో వైభవంగా అలంకరించిన ప్రత్యేక రథంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవేటవెంకటేశ్వరస్వామి వారలను



వేధమంత్రాలు, సన్నాయి, మేళతాళాలతో అలంకరించారు. మేజర్ పంచాయితీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ పాల్గొని పాలకాయలు కొట్టి హారతులు అందించి ప్రముఖులు, భక్తులు, లతో కలిసి రథాన్ని లాగి ప్రారంభించారు. గోవిందా.. హరిగోవిందా... వెంకటరమణ గోవిందా...భక్తుల నామస్మరణాలతో ఆలయం ఆవరణంలో ఐదుమార్లు ప్రదర్శనలు కన్నుల పండువగా నిర్వహించారు. భక్తులు కనులారా దర్శించుకొని కృపకు ప్రాప్తులైనారు. అనంతరం ఆలయంలో భక్తులకు తీర్థప్రసాదగోషి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేజర్ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, అర్చకులు రామాయణం రామాచార్యులు, యాదగిరిస్వామి, రమేష్‌స్వామి, టిటిడి ప్రచార మండలి సభ్యులు మాళోత్ రాములునాయక్, భక్తులు పుల్లఖండం రమేష్‌బాబు, పుల్లఖండం రాంబాబు, పరుచూరి కుటుంబరావు, కనకలక్ష్మీ దంపతులు, పుల్లఖండం వేణు, కవిత దంపతులు, వేమిశెట్టి శ్రీనివాస్ కవిత దంపతులు, మాధవరావు దంపతులు, పుల్లఖండం శ్రీనివాసరావు, బేతివెంకటేశ్వర్లు, మాళోత్ మాణిక్యమ్మ, బేతిసరోజిని, కంఠంలక్ష్మీ, రమా, భక్తజనమండలి, అధికసంఖ్యలో మహిళాభక్తులు, తదితరులున్నారు.

# కార్మికుల సమస్యలను మేనిఫెస్టోలో చేర్చాలి

*భూపాలపల్లి, నవంబర్05, ప్రభాతవార్త*

సింగరేణి కార్మికుల సమస్యలు, డిమాండ్లను మేనిఫెస్టోలో చేర్చాలని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ కోరారు. పట్టణంలోని బిఎంఎస్ కార్యాలయంలో బ్రాంచీ కమిటీ సమావేశం నిర్వహించగా భూపాలపల్లి నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి చందుపట్ల కీర్తిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి కార్మికులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వాలని, స్వంత ఇంటి కలను నెరవేర్చటం కోసం ఇంటి స్థలంను కేటాయించాలని కోరారు. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తిని పర్మినెంట్ కార్మికులతో చేయించాలని, రిటైర్‌మెంట్ కార్మికులకు అధికారులతో సమానంగా 25 లక్షల సీపీఆర్ఎంఎస్ స్కీం ఇప్పించాలని, సింగరేణి



సంస్థకు బకాయి పడిన రాష్ట్ర ప్రభుత్వం, జెన్‌కో, ట్రాన్స్‌కో నుండి డబ్బులను వసూలు చేసి ఇప్పించాలన్నారు. సింగరేణిలో నూతన బొగ్గు గనులను చేపట్టి నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కల్పించాలని, సింగరేణిలో రాజకీయ జోక్యంను పూర్తిగా రద్దు చేయాలని, అవినీతి రహిత సింగరేణిగా మార్చాలని కోరారు. సింగరేణి కార్మికుల కుటుంబాలకు సంపూర్ణంగా కార్పోరేట్ వైద్యం అందించాలని, కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుజేందర్, రేణుకుంట్ల మల్లేష్, రాసకట్ల నర్సింగరావు, కడారి శంకర్, అల్లం శ్రీనివాస్, భాస్కర్, రమేష్, గట్ట మల్లారెడ్డి, కొత్తూరి రమేష్, పాండ్రాల మల్లేష్, ఆర్ జనార్ధన్, బత్తుల స్వామి, బోయిన వెంకటస్వామి, కక్కెర్ల కార్తీక్, ఓరం లక్ష్మణ్, యూసుప్, రాజిరెడ్డి, ఈర్ల సదానందం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం: మురళీ నాయక్

## -ఆరు గ్యారెంటిలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో భారీ చేరికలు

మహబూబాబాద్, ప్రభాతవార్త

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాద్యమవుతుందని మహబూబాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మురళీనాయక్ అన్నారు. ఆదివారం జిల్లాకేంద్రంలోని 9,10,24వార్డులకు చెందిన బిఆర్ఎస్ నాయకులు డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ స ందర్బంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్ అరాచక పాలనకు త్వరలో చరమగీతం పాడుతామన్నారు. ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకాలు అర్హులైన వారికి ఎవరికి అందలేదని



విమర్శించారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పాలనలో విరక్తి చెందిన ప్రజలు కాంగ్రెస్‌కు వలసలు వస్తున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని కంటికిరెప్పలా కాపాడుకుంటూ వారికి సముచిత స్థానం కల్పిస్తామని వారికి హామి ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరుగ్యారెంటి పథకాలకు ఆకర్షితులై జిల్లాకేంద్రంలో పలు వార్డులు, సంఘాలకు చెందిన నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో 9వ వార్డు బిఆర్ఎస్ కౌన్సిలర్ హరిసింగ్, శనిగపురం మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డితో పాటు



సుమారు 1500మంది కాంగ్రెస్‌లో చేరారు. యాదవసంఘం జిల్లా వ్యవస్థాపక అధ్యక్షుడు, సీనియర్ నాయకులు మాదరబోయిన యాకన్నతో పాటుగా సుమారు 200మంది కాంగ్రెస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గణపురపు అంజయ్య, నాయకులు ఉమామురళినాయక్, సల్వాది దిలీప్, పొతరాజు రాజు, బండి వెంకన్న, వెన్నమల్ల అజయ్, కొత్త ఇంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# దళిత హక్కులకై సంతకాల సేకరణ



మహబూబాబాద్, ప్రభాతవార్త

కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి మహబూబాబాద్‌జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం గుమ్ముడూర్ ప్రాంతంలో వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో మొదటి సంతకం దళిత ఉద్యమనేత సూర్ణపు సోమయ్య చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిజెపి నరేంద్రమోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అట్టడుగు వర్గాలుగా ఉన్న దళితులు, గిరిజనులు, మహిళలు ఇతర పేదలపై జరుగుతున్న దాడులను, హత్యలను, అత్యాచారాలను అరికట్టాలని కోరుతూ రాష్ట్రపతికి అందించడానికి జరిగే సంతకాల సేకరణను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్లో నిధులు కేటాయించి వారి అభివృద్ధికి ఖర్చుపెట్టే ఎస్సి, ఎస్టి సబ్‌ప్లాన్ చట్టాన్ని ఎత్తివేయాలని కుట్రలు చేస్తున్నారన్నారు. ప్రమోషన్‌లో రిజర్వేషన్‌లు అమలు చేయాలన్నారు. ప్రైవేట్ విద్యాసంస్థలు, ఆసుపత్రులు విసూలు చేస్తున్న ఫీజల నియంత్రణకు ఎలాంటి చర్యలు చేపట్టడం లేదని ఫలితంగా పేదలు నాణ్యమైన విద్య, వైద్యానికి దూరం అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 4న ఛలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుడ్డెల రామ్మూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి కుర్ర మహేష్, నాయకులు చీపిరి యాకయ్య, మందుల మహేందర్, మచ్చ వెంకటేశ్వర్లు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి నక్క సైదులు, ఐద్వా సంఘం మహిళ నాయకురాలు సూర్ణపు సావిత్ర, బేతమల్ల విజయలక్ష్మి, శ్రావణి, నూనె శ్రీనివాస్, కిరణ్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మూడవసారి కేసిఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలి

మహబూబాబాద్, ప్రభాతవార్త

రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కేసిఆర్‌ను మూడవసారి ముఖ్యమంత్రి చేయాలని మానుకోట బిఆర్ఎస్ ఎన్నికల పరిశీలకులు, బిఆర్ఎస్ మాజీ ఎంపి అజ్మీర సీతారాంనాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూకల నరేష్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ నల్లెరుమీద నడకలాంటిదన్నారు. సిఎం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. ప్రజలు ఆలోచించి ఓట్లు



వేయాలని, అభివృద్ధికి పట్టం కట్టాలన్నారు. ఒక్కో ఇంటికి తొమ్మిది పథకాలు అందించిన ఘనత సిఎం కేసిఆర్‌కే దక్కుతుందన్నారు. మహబూబాబాద్ అభివృద్ధి చెందిందంటే అది శంకర్‌నాయక్ ఆధ్వర్యంలోనే జరిగిందన్నారు. రాష్ట్రంలో 119సీట్లకు గాను అందులో 85సీట్లు వస్తున్నట్లు ధీమా వ్యక్తం చేశారు. మిగిలిన అభివృద్ధి పనులు ఉంటే శంకర్‌నాయక్ గెలిచిన తర్వాత వాటన్నింటిని పూర్తి చేస్తామన్నారు. హైద్రాబాద్‌లో ఎస్ఎన్ఆర్ శామీర్‌పేట్‌లో గిరిజన ఆశీర్వాద సభలో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రతి ఒక్కరు హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ ఫరీద్, సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, గద్దె రవి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్యానాయక్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి సాధ్యం

కురవి, నవంబర్05, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యానాయక్‌తోనే అభివృద్ధి సాధ్యమని కురవి సోసైటి చైర్మన్ దొడ్డ గోవర్ధన్ రెడ్డి, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గుగులోతు రవినాయక్‌లు అన్నారు. ఆదివారం మండలంలోని చీమలతండా గ్రామపంచాయతీలో రెడ్యానాయక్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో ప్రతి తండాకు రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత రెడ్యానాయక్‌కే దక్కుతుందన్నారు. ఇంటి ముందు అభివృద్ధి, కంటి ముందు అభ్యర్థి అనే నినాదంతో ముందుకు కదిలి బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టి వలసవాదులకు తగిన బుద్ది చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య మంగిలాల్, ఉపసర్పంచ్ ధరావత్ వెంకన్న, నేరడ గ్రామ కన్వీనర్ భూక్య చింగ్యానాయక్, నాయకులు సుందర్, శ్రీను, భద్రు, ఈర్యా, హచ్చ, వెంకన్న, బాలు తదితరులు పాల్గొన్నారు.

## మధిర సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా గార్లవాసి పాలడుగు భాస్కర్

గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:

నవంబర్30న జరుగనున్న అసెంబ్లి ఎన్నికల్లో ఖమ్మంజిల్లా మధిర నియోజకవర్గ సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా సిఐటియు రాష్ట్రప్రధాన కార్యదర్శి, జాతీయకమిటి సభ్యులు, గార్లవాసి మండల కేంద్రంలోని ఇంధిరానగర్‌కు చెందిన పాలడుగు భాస్కర్‌ను సిపిఎం రాష్ట్రకార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం ప్రకటించారు. పేదకార్మిక కుటుంబంలో పుట్టిన భాస్కర్ గార్ల నుండి ఉద్యమ ప్రస్తానం డిల్లీ వరకు సాగింది. చిన్నతనం నుండియే ప్రశ్నించే గొంతుకగా ఎదిగి విద్యార్థుల సమస్యలు, అట్టడుగు వర్గాల సమస్యల, హమాలీకార్మికుల, పంచాయితీ కార్మకుల సమస్యలపై అలుపరెగని ఉద్యమాలు చేయడమే కాక నాయకత్వం వహించి సమస్యల పరిష్కారంలో సఫలీకృతమయ్యారు. 25సంవత్సరాలకు పైగా ఉద్యమ ప్రస్థానం సాగుతు భాస్కర్ సిఐటియు మండల కార్యదర్శిగా అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, సిఐటియు జాతీయ కమిటి సభ్యులుగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా భాస్కర్‌ను ఎంపికచేయడం పట్ల సిపిఎం ప్రజాసంఘాలు, నాయకులు, శ్రేయోభిలాషులు, స్నెహితులు, ప్రముఖులు, తదితరులు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## సేవాలాల్‌సేన నుండి స్వతంత్ర్య అభ్యర్థిగా మోతిలాల్



మహబూబాబాద్, నవంబర్05, ప్రభాతవార్త

మహబూబాబాద్ నియోజకవర్గం నుండి సేవాలాల్‌సేన నుండి ధరావత్ మోతిలాల్‌నాయక్ స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో నిలుస్తున్నారని సేవాలాల్‌సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్ననాయక్ తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్ అధ్యక్షతన ఆదివారం జరిగిన సమావేశంలో ఆయనమాట్లాడుతూ.. విద్యార్థిదశలో అనేక ఉద్యమాలు చేసి సేవాలాల్‌సేన వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు భూక్య జంజీవ్‌నాయక్ నాయకత్వంలో జరిగిన ప్రతి పోరాటంలో బడుగు,బలహీన వర్గాల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన నాయకుడు మోతిలాల్‌నాయక్ అని కొనియాడారు. సేవాలాల్‌సేన జాతీయ కోర్‌కమిటీ నాయకులు, ప్రజలకు సుపరిచితుడు, సేవాలాల్‌సేన అండదండలతో మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించినట్లు తెలిపారు. ఈ నెల 8న నామినేషన్ వేయనున్నందున సేవాలాల్‌సేన నాయకులు భారిగా తరలిరావాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ మాలోతు సురేష్‌నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శులు రాంబాబునాయక్, పట్టన అధ్యక్షుడు దిలీప్‌నాయక్, నాయకులు బోడ సుమన్ పాల్గొన్నారు.

## మానుకోట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం



మహబూబాబాద్ రూరల్, నవంబర్05, ప్రభాతవార్త

త్వరలో జరుగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగురడం ఖాయం అని మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ మురళినాయక్‌కు భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మీసాల వెంకన్న కోరారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరుపథకాలను మండలంలోని వి.ఎస్ లక్ష్మీపురం గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఒబిసి మండల అధ్యక్షుడు పుణ్యపుర్తి ఐలయ్య, నాయకులు బుచ్చయ్య, లింగన్న, నర్సయ్య, సత్యనారాయణ, పాపయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు

గార్ల, నవంబర్5 ప్రభాతవార్త:

మండల పరిధి మద్దివంచ, కొత్తతండా గ్రామాలలో వివిధ పార్టిల నుండి కాంగ్రేస్‌పార్టిలోకి భారిగా చేరికలు జరిగాయని కాంగ్రేస్‌పార్టి మండల అద్యక్షులు ధనియాకుల రామారావు తెలిపారు. ఆదివారం వివిధ పార్టిల నుండి చేరిన 15కుటుంబాల వారిని కాంగ్రేస్‌పార్టి కండువా కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. మండలంలోని ఎంపికచేసిన గ్రామశాఖ అద్యక్షులను ప్రకటించి నియామక పత్రాలను వారికి అందచేశారుజ రానున్న అసెంబ్లి ఎన్నికల్లో పార్టి గెలుపుకు మాశక్తివంచన లేకుండా సైనికుల్లా పనిచేస్తామని, ఎంపికకు కృషి చేసిన జిల్లా అద్యక్షులు భరత్‌చంద్రారెడ్డి, మండల అద్యక్షులు రామారావులకుఎంపికైన గ్రామశాఖ అద్యక్షులు మాట్లాడి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో గండా వెంకటరెడ్డి, బాపనపల్లి సుందర్, బాదావత్ రవి, ఆడెపు వెంకటేశ్వర్లు, తదితరులున్నారు.

# మేచరాజుపల్లిలో కాంగ్రెస్‌లో చేరికలు

నెల్లికుదురు, నవంబర్ 5, ప్రభాతవార్త

మండలంలోని మేచరాజుపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ముఖ్యనాయకులు పార్టీకి రాజీనామ చేసి, కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మురళినాయక్, పార్టీ సీనియర్ నాయకులు నాయిని సత్యపాల్‌రెడ్డి, కాసం లక్ష్మారెడ్డి, రంజిత్‌రెడ్డి, సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోతు బాలాజీ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరినవారిలో మాజీ గ్రామాభివృద్ధి కమిటీ ఛైర్మెన్ గండు వీరన్న గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు కోటగిరి గుంశవళీ గౌడ్, దేశగాని బలరాం గౌడ్‌తోపాటు ముఖ్య బిఆర్ఎస్ నాయకులు కోటగిరి యాదగిరి, రమేష్, సురేష్, మంజుంపల్లి చంద్రయ్య, గిరికత్తుల నందకిషోర్, రాములు,



కూరపాటి వెంటకయ్య, నాగుల యుగేందర్, వల్లకొండ వెంకన్నతోపాటు పలువురు చేరారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెలిశాల లక్ష్మీదేవేందర్‌రావు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, దేశగాని వెంకన్న, కోటగిరి రమేష్, డిల్లి కళ్యాణ్, దేగల సుధాకర్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## బిఆర్ఎస్ నాయకున్ని పరామర్శించిన ఉపాదయాకర్‌రావు

పెద్దవంగర, నవంబర్05, ప్రభాతవార్త



మండలంలోని గంట్లకుంట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు బందు వెంకన్న తండ్రి బందు మల్లయ్య అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి, ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషాదయాకర్‌రావు వారి పార్థివదేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఆమె వెంట పాలకుర్తి దయాకర్‌రావు, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, సర్పంచ్ చింతల భాస్కర్, ఈరెంటి శ్రీనివాస్, పాకనాటి సోమారెడ్డి, సునిల్‌రెడ్డి, శ్రీరామ్ సంజయ్, పులిగిల్ల పూర్ణచందర్, కాసాని కుమార్, గుంటల మల్లయ్య తదితరులు ఉన్నారు.

## మండలాన్ని ఇచ్చాం మర్చిపోవద్దు

ఇనుగుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త



నూతనంగా మండల ప్రజలకు ఇనుగుర్తి మండలాన్ని ఏర్పాటు ఇచ్చాం, తిరిగి వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో శంకర్‌నాయక్‌కు ఓట్లు వేసి గెలిపించడం మర్చిపోవద్దని డాక్టర్ సీతామహాలక్ష్మి అన్నారు. భారత దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ అభివృద్ధితో పాటు వివిధ సంక్షేమ పథకాలను అమలు చేశారన్నారు. ప్రభుత్వ పథకాలు ఇంటింటికి ఏదో విధంగా ప్రతి ఇంటికి అందాయన్నారు. రాబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి శంకర్‌నాయక్‌ను గెలిపించి, డిసెంబర్ 3తరువాత వలస వచ్చిన ఎన్నికల్లో తిరుగుతున్న వలసవాదుల్ని సాగనంపుదామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య, మండల వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గండు సావిత్రమ్మ, సర్పంచ్‌లు దార్ల రామూర్తి, గండు నాగయ్య, శ్రీకాంత్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లెక్చరర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా నారాయణ

తొర్రూరు, నవంబర్ 05, ప్రభాతవార్త

తెలంగాణ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడుగా తొర్రూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ బరిగల నారాయణ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఒకేషనల్ సెక్రెటరీ రవిందర్, అసోసియేట్ ప్రెసిడెంట్ జి. రవి, వైస్ ప్రెసిడెంట్ ఎం. కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ కటారపు తిరుపతిరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణ మాట్లాడుతూ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, తెలిపారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భూక్యా రాజు, రవిందర్, నరసయ్య, శివరామకృష్ణ, సునీత, సురేష్, అనిత, అరుణ, వెంకయ్య, రవి, చెంచు రాజు, కొమ్ములు రమేష్, ఐలయ్య, ప్రభాకర్, నవీన్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి అభివృద్దే బిజెపి లక్ష్యం

తొర్రూరు, నవంబర్ 05, ప్రభాతవార్త

పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధే బిజెపి లక్ష్యంగా అభ్యర్థిగా లెగా రాంమోహాన్ రెడ్డి గెలుపు కోరుతూ ఆదివారం అభ్యర్థి తనయుడు లెగా వెంకట్‌రెడ్డి కూతురు సృజనా రెడ్డిలు మున్సిపల్ కేంద్రంలో 1, 2, 3, 4, వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో ఎర్రబెల్లి దయాకర్ రావు చేసిన అభివృద్ధి శూన్యంమని అన్నారు. నియోజక వర్గ అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని తెలిపారు. ఎస్టీవో, రిజిస్ట్రేషన్ కార్యాలయాలు, మినిస్టేడియం, ఫైర్ స్టేషన్ వంటి హామీలు ఇచ్చిన ఎర్రబెల్లి దయాకర్ రావు నేటికి నేరవేర్చలేదని అన్నారు. స్థానికుడు అయిన లేగా రాంమోహాన్ రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. బిజెపి తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, కౌన్సిలర్ కొలుపుల శంకర్, నాయకులు రాజశేఖర్, ఎస్సీ మోర్చ మానుకోట జిల్లా ఇన్చార్జ్ అలిసేరి రవిబాబు, యాకయ్య, రాజేష్, రవి, శేఖర్, భరత్, కాగు నవీన్, సంతోష్, శివసాయి, శ్రీనాథ్, రాజు, చలపతి తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబ స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

ఇనుగుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త



మండలంలోని లాలు తండాలో ఆదివారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించినట్లు ఎక్సైజ్ సిఐ తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ.... లాలు తండాలో నిర్వహించిన తనిఖీల్లో 2వేల లీటర్ల బెల్లం పానకం స్వాధీనం చేసుకుని 5గురిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఎక్సైజ్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, నరేష్, సుధాకర్, నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పోలీసుల కవాతు

ఇనుగుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త

రాబోవు ఎన్నికలను పురస్కరించుకుని ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మండల కేంద్రంలో కేసముద్రం ఎస్సై తిరుపతి, మహబాద్ సిఐ రమేష్ ఆధ్వర్యంలో కేంద్ర బలగాలతో మండల కేంద్రంలో ఆదివారం పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం పోలీసులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీకి బ్రహ్మరథం పడ్తున్న జనం

ఇనుగుర్తి, నవంబర్ 5, ప్రభాతవార్త

మానుకోట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేస్తున్న డాక్టర్ మురళినాయక్‌కు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆదివారం మండల కేంద్రంతోపాటు మండలంలోని అయ్యగారి పల్లి, లాలు తండ, రాము తండ, చీన్యతండ గ్రామాల్లో ఏ గ్రామానికి వెళ్ళినా ప్రజలు ఘనంగా స్వాగతం తెలియచేస్తున్నారు. కాగ మండలంలోని చిన్ననాగారం గ్రామంలోకి వస్తున్న క్రమంలో స్వాగతతోరణం వద్ద ప్రజలు, నాయకులు స్వచ్ఛందంగా మంగళహారతులు, బతుకమ్మలు, డప్పుచప్పుల్లతో డాక్టర్ మురళినాయక్‌కు స్వాగతం పలుకగా, గ్రామానికి చెందిన ముత్యాలమ్మ తల్లి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీలను వివరిస్తు ఇంటింటి



ప్రచారం నిర్వహించారు. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన వార్డు సభ్యులు, కార్యకర్తలు దాదాపు 1వంద మందికి పైగా జిల్లా అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మురళినాయక్ మాట్లాడుతూ.... గత 10సంవత్సరాలుగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారన్నారు. ప్రజల కష్టాలను తొలగించేందుకే నన్ను కాంగ్రెస్ పార్టీ మీముందుకు వంపిందన్నారు. మానుకోట గడ్డపై కాంగ్రెస్ పార్టీని గెలిపించేకోవడానికి ప్రతి ఒక్కరు సైనికుల్లా పనిచేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని కమ్యునిటీ హాల్‌ను మంజూరి చేపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కోఆర్డినేటర్ బైరు అశోక్, మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్, వివిధ గ్రామ పార్టీ అధ్యక్షులు తుమ్మనపల్లి సతీష్, గంజి రాజేందర్‌రెడ్డి, కామినేని సురేష్, జనార్ధన్, మల్లేషం, మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్, జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, శ్యామ్, దానరి ప్రకాష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

# అభివృద్ధికి పాటుపడుతున్న పార్టీనే ఆదరించండి

గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త

రాష్ట్రంలో గత పదేళ్లుగా అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధి కొరకు పాటుపడుతున్న బిఆర్ఎస్ పార్టీని తిరిగి ఈ ఎన్నికల్లో ఆదరించి గెలిపించాలని, మూడోసారి కూడా కెసిఆర్‌ను సిఎం ను చేసుకోవాలని మానుకోట ఎమ్మెల్యే శంకర్‌నాయక్ అన్నారు. తన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మండలంలోని లక్ష్మీపురం, అప్పరాజుపల్లి, జంగుతండా, జగన్నాయకులగూడెం, మదనాపురం, గాజులగట్టు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఓట్ల కోసం మాయమాటలతో మళ్లీ ప్రజల ముందుకు వస్తున్న బిజెపి, కాంగ్రెస్ పార్టీలను తరిమి కొట్టాలన్నారు. మానుకోట నియోజకవర్గంలో కారు దూసుకుపోతున్నదని అన్నారు. పదేళ్లలో మానుకోట ఏ స్థాయిలో అభివృద్ధి చెందిందో ప్రజలు గమనించాలని, జిల్లా చేయడంతో పాటు మెడికల్ కళాశాలతో సహా పలు కళాశాలలు మంజూరు చేయించి మానుకోట ప్రాంతాన్ని ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చడం జరిగిందన్నారు. నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కంకణ బద్ధుడనై ఉన్న తనకు మూడోసారి అవకాశం ఇవ్వాలని కోరారు. గతంలో ఏ పాలకులు కూడా రాష్ట్రంలో ప్రజల బాగోగుల



గురించి, రైతులు, మహిళల కష్టాల గురించి పట్టించుకోలేదన్నారు. సిఎం కేసిఆర్ నేతృత్వంలో అనే పథకాలు అమలు చేసి రైతును రాజును చేసాడని, మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి చేసాడని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన సిఎం కెసిఆర్ దేశానికే ఆదర్శంగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు బీరవెల్లి భరత్‌కుమార్‌రెడ్డి, జెడ్పీ కోప్షన్ సభ్యుడు ఎండి కాసిం, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటకృష్ణారెడ్డి, సంపత్‌రావు, రహీం, ముక్కా లక్ష్మణ్‌రావు, నర్సింహనాయక్, కటార్‌సింగ్, వెంకన్న, జంపయ్య, ఎంపిటిసి కిషన్, వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, కోడి రవి, సర్పంచ్‌లు రణధీర్‌రడ్డి, రాంమూర్తి, రవీందర్‌యాదవ్, బెజ్జం రమేష్, వల్లెపు శ్రీను, సోమునాయక్ తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్‌లో చేరిక..

ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా పలువురు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి గులాబి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అదేవిధంగా మండలంలోని మర్రిమిట్ట గ్రామంలో ముయ్యబోయిన పాపయ్య కుటుంబ సభ్యులు ఆదివారం బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు మండల ఉపసర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వల్లెపు నాగరాజు తెలిపారు.




## అమరుల ఆశయ బాటలో సాగుదాం




గూడూరు, నవంబర్ 5, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కరించే నూతన సమాజాన్ని ఏర్పాటు చేయడం కోసం తమ ప్రాణాలు త్యాగం చేసి అమరులైన వారి ఆశయసాధన బాటలో సాగుదామని సిపిఐఎంఎల్ ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఈనెల 1 నుండి 9 వరకు నిర్వహిస్తున్న అమరవీరుల వారోత్సవ సభల సందర్భంగా ఆదివారం గూడూరులోని ఆ పార్టీ కార్యాలయం వద్ద ప్రజాపంథా జెండా ఎగురవేసి మాట్లాడారు. దేశంలో పేద ప్రజల అవసరాలు తీర్చడంలో నేటి పాలకులు పూర్తి విఫలమయ్యారని విమర్శించారు. ఒకవైపు భారత స్వర్ణోత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో పేదరికం, నిరుద్యోగం, ఆకలి, వలసలు, కులవివక్ష ఇంకా రాజ్యమేలుతునే ఉన్నాయన్నారు. రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం నియంత పోకడలు పోతున్నదన్నారు. ప్రజలు ఉద్యమించి సాధించుకున్న తెలంగాణాలో ఉద్యోగాలు, మౌళిక వసతులు కరవయ్యాయన్నారు. దేశంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాపంథా నాయకులు భాస్కర్‌రెడ్డి, పైండ్ల యాకయ్య, కొమురమల్లు, మెదిన్, జంపయ్య, లక్ష్మయ్య, వెంకన్న, సమ్మయ్య, వీరస్వామి పాల్గొన్నారు.

# ప్రజలు పోలీసులకు సహకరించాలి



కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంతంగా జరగడానికి ప్రజలు పోలీసులకు పూర్తిస్థాయిలో సహకరించాలని మానుకోట రూరల్ సిఐ రమేష్‌నాయక్ కోరారు. ఎన్నికల నిర్వహణలో బందోబస్తు విధులకు గాను కేటాయించిన కేంద్ర బలగాలు కేసముద్రం మండలానికి విచ్చేసిన సందర్భంగా వారితో కలిసి స్థానిక పోలీసులు ఇనుగుర్తి మండల కేంద్రం నుండి కేసముద్రం మండల కేంద్రం వరకు ఆదివారం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ మాట్లాడుతూ ప్రజలందరు శాంతియుతంగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించే పోలీసులకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ తిరుపతి, కేంద్ర సాయుధ బలగాలు, స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

## కేసముద్రంలో ఏఎల్ఓ కార్యాలయం ఏర్పాటు చేయాలి

కేసముద్రం, నవంబర్ 5, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతంగా ఎదుగుతూ పెద్ద సంఖ్యలో కార్మికులు పని చేస్తున్న కేసముద్రం మండల కేంద్రంలో అసిస్టెంట్ లేబర్ ఆఫీస్ (ఎఎల్ఓ)ను ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ డిమాండ్ చేసారు. కేసముద్రంలో ఆదివారం జరిగిన సిఐటియు మండల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎఎల్ఓ కార్యాలయం ఏర్పాటు చేయడం వల్ల చుట్టు పక్కల మండలాల వారికి కూడా ప్రయోజనం చేకూరుతుందన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు దీనిపై స్పష్టమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా కార్మికుల ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి కూడా హామీలివ్వాలన్నారు. కార్మికులకు కనీస వేతనాలు, స్కీం వర్కర్లకు సామాజిక భద్రతా చట్టాల అమలు, అసంఘటిత రంగ కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటు వంటి అంశాలను తమ మెనిఫెస్టోలో చేర్చాలన్నారు. జిల్లాలో ఉక్కు, బైరటీస్, సున్నం పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, అంగన్వాడీ, ఆశ వర్కర్లు, ఐకెపి విఓఎలు, మధ్యాహ్నభోజన కార్మికులకు సామాజిక భద్రత చట్టాలు అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు సమ్మెట రాజమౌళి, మండల కన్వీనర్ జల్లె జయరాజ్, చాగంటి కిషన్, మంగమ్మ, రజని, ప్రమీల పాల్గొన్నారు.



# ఓటర్లే దేవుళ్ళు.. నేను పూజారిని

– కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి

పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త

ఓటర్లే తనకు దేవుళ్లని, పూజారిగా పనిచేస్తానని ఎమ్మెల్యేగా తనకు అవకాశం ఇచ్చి అభివృద్ధి చేసి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి హామి ఇచ్చారు. ఆదివారం పట్టణంలో అంబేద్కర్ విగ్రహ కూడలి నుంచి బస్టాండు చౌరస్తా వరకు రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ రాక్షష పాలన కొనసాగిస్తున్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కేసిఆర్ రాక్షస పాలన అంతమొందించాలంటే కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సబ్బండ వర్గాలకు న్యాయం జరగాలని తెలంగాణ రాష్ట్రాన్ని సోనియాగాంధీ ఇస్తే కేవలం కుటుంబం పాలన కొనసాగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసిన తల్లి సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు సోనియాగాంధీని ఎప్పటికి మర్చిపోరని ఆయన తెలిపారు. కేసిఆర్ తెలంగాణ వస్తే నిధులు, నియామకాలు, నీళ్లు, మనకే వస్తాయని ప్రగల్భాలు పలికాడని, తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ బిడ్డల ఆత్మ బలిదానాలు చేసుకుంటే తల్లి సోనియమ్మ చలించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాష్ట్రంలో కేసిఆర్ అబద్దాల ప్రభుత్వం నడుస్తుందని ప్రజలకు ఇచ్చి హామీలను నెరవేర్చడంలో విఫలం అయ్యారని ఆయన గుర్తు చేశారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తేనే మన బ్రతుకులు మారుతాయని ప్రజలు భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇండ్లు, నీటి ప్రాజెక్టులు. నిర్మాణం చేపటినట్లు తెలిపారు. ఎక్కడ చూసినా ఏ గ్రామంలో చూసినా కాంగ్రెస్ హయాంలో జరిగిన అభివృద్ధి కనిపిస్తుందని అన్నారు. ప్రజలు ఆలోచించి ఎన్నికల్లో ఓటు వేయాలని కోరారు.



గత తొమ్మిదిన్నర 10 సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వ మయాంలో పరకాల పట్టణంలో నిరుపేద అర్హులకు ఒక్కరిపైన దళితబందు, బీసీబంధు, గృహలక్ష్మివచ్చిందా ప్రజలను అడిగారు. తనకు ఎన్నికల్లో అవకాశం ఇస్తే పరకాల రూపు రేఖలు మార్చి వ్యాపార విద్య కేంద్రంగా నెలకొల్పుతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తక్కళ్లపెల్లి స్వర్ణలత, కౌన్సిలర్ జయమ్మ, సీనియర్ నాయకులు, గన్నోజు శ్రీనివాసచారి, పట్టణ అద్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్, మండల అధ్యక్షుడు కట్కూరి దేవేందర్‌రెడ్డి, మహ్మద్ అలీ, దుద్యాల రాజేశ్వర్‌రావు, బొచ్చు చందర్, ఒంటేరు రామ్మూర్తి, రంజాన్‌అలీ, మంద రామచందర్, మహమ్మద్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌కు ఓటు వేసి కష్టాల పాలవ్వొద్దు

**- సీఎం కేసీఆర్ పాలనలోనే మరింత అభివృద్ధి**
**- ఎవరెన్ని కుట్రలు పన్నినా బిఆర్ఎస్‌దే విజయం**
**- ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

*పరకాల, నవంబర్ 5, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీ మాయమాటలు చెప్పుతూ ప్రజలను మోసం చేస్తుందని, ఆ పార్టీ చెప్పే మాయ మాటలకు మోసపోవద్దని పరకాల నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా దామెర మండలం లోని కోగిల్వాయి, వెంకటాపూర్, సింగరాజుపల్లి గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రాష్ట్రంలో అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. పేదింటి ఆడబిడ్డల తల్లిదండ్రులకు పెళ్ళిల్లు చేయడం భారంగా మారుతోందని గుర్తించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మి,



షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకుంటున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి భీమా సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చే రూ. 2000 పెన్షన్‌లో రూ.1100లు గ్యాస్ సిలిండర్‌కు పోతున్నాయని ఆలోచించి గ్యాస్ సిలిండర్ దరను రూ. 400లకు ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వమని రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు ఇస్తే చాలు అంటుండగా ఉత్తంకుమార్‌రెడ్డి రైతుబంధు నిలిపి వేయాలని అంటున్నాడని ఆరోపించారు. డ్వాక్రా మహిళల కోసం సౌభాగ్యలక్ష్మి పథకం తీసుకువచ్చినట్లు తెలిపారు. గత ప్రశుత్వాలు కేవలం ఓట్ల కోసమే వాడుకున్నారని ఎప్పుడు వాళ్ల అభివృద్ధి కోసం ఆలోచించిన పాపాన పోలే దన్నారు. దళితులు ఆర్థికంగా ఎదగాలని, అప్పుడే సమా జంలో ఉన్నతంగా ఉంటారని సీఎం కేసీఆర్ ఆలోచన నుండి పుట్టింది దళిత బంధు పథకం అని వారికి నిచ్చి రంగాల్లో ప్రభుత్వం పెట్టుబడులు పెట్టి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు పాటు పడుతు న్నామని నాడు ఒకరి కింద పనిచేస్తే దగ్గర నుండి



ఓనర్ స్థాయి వరకు ఎదిగారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. పరకాల నియోజకవర్గ అభివృద్ధి మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మరోసారి ఆశీర్వదించి, అండగా నిలవాలని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజలు ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పిటిసి ఎంపిపి మండల అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముదిరాజుల సంక్షేమానికి కేసీఆర్ పెద్దపీట

**ఉచితంగా చెరువుల్లో చేప పిల్లల పంపిణీ**
**ముదిరాజులకు వలలు, వాహనాలు అందజేత**
**సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాల్లో ప్రోత్సాహం**
**ఎన్నికల తరువాత ఊరూర పెద్దమ్మ తల్లి దేవాలయాలు**
**ములుగు ఎన్నికల ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**

*ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త :*

ముదిరాజుల సంక్షేమానికి సిఎం కేసీఆర్ పెద్ద పీట వేస్తూ వారిని ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రోత్సహిస్తున్నారని ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనవాస్ రెడ్డి అన్నారు. ములుగులోని లీలా గార్డెన్‌లో ముదిరాజుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు, ముదిరాజు సంఘం జిల్లా నాయకులు ఏర్ల వెంకన్న అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ములుగు నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జీ, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతిలు హాజరైనారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి మీ బిడ్డ అని, ఈ సారి ముదిరాజులు మద్ధతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించు కోవాలని ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం వచ్చాక కేసిఆర్ ముది రాజుల అభ్యున్నతికి పాటు పడుతు న్నారని, వారికి జీవనోపాధి కోసం మిషన్ కాకతీయలో చెరువులు, కుంటల మరమ్మతులు చేయించి సాగునీరు అధిక మొత్తంలో నిల్వ ఉండేలా చేసి అందులో చేప పిల్లను ఉచితంగా పంపిణీ చేస్తు న్నారని అన్నారు. ముదిరాజులు ప్రమాదవశాత్తు వృత్తిలో భాగంగా మృతి చెందితే ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఆదుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల తరువాత ముదిరాజుల కోసం ఊరూర పెద్దమ్మ తల్లి దేవాలయాలను నిర్మిస్తామని, జిల్లా కేంద్రంలో ముదిరాజు భవన్ నిర్మిస్తామని తెలిపారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి కళ్లముందే కనిపిస్తుందని, జిల్లా ఏర్పాటుతో ములుగులో అన్ని రకాల ప్రభుత్వ కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. తెలంగాణ ప్రజలను ఆదుకునేందుకు రైతు బంధు, రైతు బీమా, ఆసరా పెన్షన్‌లు, దివ్యాంగుల పెన్షన్‌లు, షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మీ, కేసిఆర్ కిట్ తదితర పథకాలను ప్రవేశపెట్టి ఆదుకున్నారని తెలిపారు. ములుగు జిల్లా కేంద్రంలో 300 పడకల ఆసుపత్రి ఏర్పాటు, మెడికల్ కాలేజీ మంజూరు చేయడం, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు, ఫైర్ స్టేషన్, మల్లంపల్లి మండలం



ప్రకటన చేయడంతో ఈ ప్రాంత ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం కేసిఆర్ ప్రవేశపెట్టి మేనిఫెస్టో ఎంతో అద్భుతమైందని, కేసిఆర్ బీమా పథకంలో భూమిలేని నిరుపేదలకు సైతం లబ్ది జరుగుతుందని అన్నారు. పెన్షన్ రూ. 5 వేలు, దివ్యాంగులకు రూ. 6 వేలు, మహిళలకు రూ. 3 వేలు అందించడం, రైతు బందు ఎకరాకు రూ. 16 వేలు, రూ. 500 లకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ సాంబారి సమ్మారావు, ముదిరాజు నాయకులు మేడబోయిన అశోక్, కొంతం రాజన్న, మోరె రాజయ్య, సాద యాదగిరి, సాద రాజు, గోనెల ప్రభాకర్, గండి కుమార్, మెట్టు సురేష్, కొండ బోయిన దిలీప్, ఎంబటి సదయ్య, గోంద సారంగం, నర్ర భద్రయ్య, బిఆర్ఎస్ లింగాల రమణారెడ్డి, గై అశోక్, బుర్ర సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా బుల్లెట్ ఎంకన్న ఆధ్వర్యంలో కళాకారులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# కేసీఆర్ తప్పుడు ప్రచారాలను తిప్పికొట్టాలి

**మొదటి పేజి తరువాయి :**

పాత్రపై మట్టాడారు. పేపర్‌లీకులతో పాలన చేస్తూ తెలంగాణలో ఇవ్వని ఉద్యోగులు ఇచ్చినినట్లు చెప్పుతూ కేసిఆర్ తప్పుడు లెక్కలను ప్రజలకు వివరించాలని, ధరని తీసేస్తారని, ధరణి తీసేస్తే రైతులకు నష్టమని బెదిరిస్తున్న కేసిఆర్ మాటలు నమ్మవద్దని అన్నారు. ఎంతో ప్రచారం కలిగిన అభివృద్ధిని కావాలనే కాలరాచాడని, జిల్లా పేరుతో నగరాన్ని రెండు ముక్కలు చేసి ఓరుగల్లు చరిత్రను కావాలనే కనుమరుగు చేసిన కేసిఆర్‌ను ఒడించాలని అన్నారు. తెలంగాణ ఉద్యమ చరిత్రలో దీర్ఘకాలిక చరిత్ర అనుభవం కలిగిన మేము దుష్టపాలనను అంతం చేయడం కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మద్దతు పలుకుతున్నామని అన్నారు. రానున్న కాలంలోనే ప్రజాస్వామ్య పాలన కొనసాగించాలని, బలహీన వర్గాల అభివద్ధికి పేద్దపీట వేయాలని, ఉద్యమకారుల అభివృద్ధి బోరును నియమించడం లాంటి ముఖ్యమైన విషయాలు అమలుతో కాంగ్రెస్‌కు మద్దతు పలుకుతున్నామని చెప్పారు.



# చత్తీస్‌ఘడ్ సరిహద్దు వెంట 5 కి.మీ మేర బ్రాండి షాపులు, కల్లు దుకాణాలు బంద్

**ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

*ములుగు, నవంబర్ 5, ప్రభాతవార్త :*



నవంబర్ 7 వ తేదీన చత్తీస్ ఘడ్ రాష్ట్ర శాసన సభకు తొలి విడత ఎన్నికలు జరుగు తున్నందున ఆ రాష్ట్ర సరి హద్దును ఆనుకొని ఉన్న 5 కిలో మీటర్ల పరిధిలోని అన్ని మద్యం దుకాణాలు, కల్లు డిపోలను ఈ నెల 5 వ తేదీ సాయంత్రం 5 గంటల నుండి 7 వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు పోలింగ్ ముగిసే వరకు మూసి వేయాలని, డ్రై డే గా పాటించాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. ఏదైనా ఉల్లంఘనలు గుర్తించబడితే ఎక్సైజ్ చట్టం ప్రకారం తగిన చర్య తీసుకోవడం జరగుతుందని ఆమె పేర్కొన్నారు.

## తూర్పులో బిఅర్ఎస్‌కు
# మద్దతుగా తరలివచ్చిన జనం

**..ఖిలా వరంగల్‌లో నరేందర్‌కు ఘనస్వాగతం**

*ప్రభాతవార్త ప్రతినిధి వరంగల్*



వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని 38వ డివిజన్లో కార్పొరేటర్ బైరబోయిన ఉమాదామోదర్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చేరికల కార్యక్రమానికి వచ్చిన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ కు ఖిలా వరంగల్ ప్రజలు ఘనస్వాగతం పలికి భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కింగ్రెస్ బిజెపి పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో బిఆర్ఎసన పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్ నరేందర్ మాట్లాడుతూ వరంగల్ తూర్పు నియోజకవర్గాన్ని అబివృద్ధి నోయుకోకోకుండా చేశారు. అజంజాహి మిల్ కాంగ్రెస్ అమ్ముకుని ఉపాది లేకుండా చేస్తే కేసీఆర్ మెగా టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి 10వేల ఉద్యోగాల కు రూపకల్పన చేశారు. కేసీఆర్ అన్ని వర్గాలకు అండగా మేనిఫెస్టో రూపొందించి లో ఉన్న పథకాలను రెట్టింపు చేసి కొత్త పథకాలను రెట్టింపు చేసి కొత్త పథకాల ను గేలిచినంక అందిస్తారు. 11సార్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పాలకులు ఎందుకు పూర్తి చేయలేదు తెలంగాణ పాదించుకున్నాక కేసీఆర్ నాయకత్వాన ఎంత అభివృద్ధి చెందింది గమనించాలన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్థా అన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీ అందించలని కోరారు.

ఉద్యమకారులు, మేదావులు, నిరుద్యోగులు, మహిళలు, రైతులు, కార్మికులు, ఉద్యోగులు, అందరు ఏకమై బిఆర్ఎస్ దుష్టపాలనను అంతం చేయడం కోసం రానున్న 25 రోజులు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు వేదిక చైర్మన్ ప్రొఫేసర్ కూరపాటినారాయణ, అంబటి శ్రీనివాస్, జావిద్, శ్రీనివాస్, డోలి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.